కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
మంగళవారం 29, అక్టోబర్ 2024 16 పేజీలు

## నవంబర్ 1వ తేదిన బీసీ కమిషన్
# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటన



### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 1 వ తేదీన కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

9లో...

# చిట్‌ఫండ్స్ మోసాలు


రిజిస్టర్ చిట్స్ అని చెబుతూ మోసాలకు పాల్పడుతున్న యాజమాన్యాలు

లక్షల కోట్లు దండుకొని బోర్డ్స్ తిప్పేస్తున్న సంస్థలు

బాధితులకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రభుత్వం చొరవ తీసుకొని ఆదుకోవాలని బాధితులు వేడుకోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : చిట్ ఫండ్స్‌లలో పొదుపు చేయండి, డబ్బులు ఎక్కడికి పోవు అని నమ్మించి సభ్యులను చేర్చుకొని డబ్బులు ఇవ్వకుండా బోర్డులు తింపేసి తిరుగుతున్న అనేక చిట్‌పండ్స్ యాజమాన్యాలు.జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురిలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాలలో అనేకమంది చిట్టిల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఆఫీసులు నెలకొల్పి ఎలాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండానే ఈ వ్యవహారాలు నిర్వహిస్తున్నారు.



2లో..

## బాలికలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి



అస్వస్థతకు గురైన కెజీబీవీ విద్యార్థులను పరామర్శించిన మంత్రి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని కెజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థినీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పరామర్శించారు.

2లో..



## రామగుండం కమిషనరేట్‌లో
# ఓపెన్ హౌస్ ప్రారంభం

16లో...

ఎకె 47, కార్బన్, ఎస్ఎల్ఆర్, పిస్టల్‌తోపాటు పలు ఆయుధాలపై అవగాహన

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.



## శిథిలావస్థలో
# బాలికల సంక్షేమ హాస్టల్

తక్షణమే చర్యలు చేపట్టాలి.. డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్

2లో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని బాలికల సంక్షేమ హాస్టల్‌ను సోమవారం డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు సందర్శించారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు.

# నేర విచారణ సమర్థవంతంగా పూర్తి చేయాలి

**పెండింగ్ కేసుల త్వరగా పరిష్కరించాలి**

**పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపివో వ్యవస్థ ఉండాలి**

**పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి**

**ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలి**

**క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టిపెట్టడంతో పాటు పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తూ గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు.ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిఆని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పనిచేయాలని ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్‌గ్రేవ్ కేసులు,గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల, నివారణకు రాత్రిపూట,పెట్రోలింగ్ వ్యవస్థను,నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు.దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీంను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్‌స్టేషన్ పరిదిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు,వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేసులునమోదు చేయాలని అన్నారు.నాన్ బెయిలెబుల్ కేసులు తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై అమలుచేయాలని,నేరాలు చేసినవారు విధిగా పోలీస్‌స్టేషన్‌కు హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయాలని అన్నారు.రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తగిన సూచన బోర్డులు ఏర్పాటు చేయాలని,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి,మూలాలను,కీలకవ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ఇసుక,గుట్కా,పిడిఎస్ రైస్,పేకాట,గుడుంబా వాటిపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్టులు చేయాలని సూచించారు.

**పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపివో వ్యవస్థ కలిగి ఉండాలి...** ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకొని ఏరకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్‌శాఖ పట్ల మరింత నమ్మకం,గౌరవం పెంపొందించేలా పనిచేయాలన్నారు.విపివోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు.

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు...:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో ఎస్పీ భీంరావు,డిఎస్పీలు రవీంద్రకుమార్,రఘుచందర్,ఉమా మహేశ్వరరావు,డిసిఆర్‌బి,సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, రఫీక్‌ఖాన్, సిఐలు వేణుగోపాల్, రామ్‌నర్సింహారెడ్డి, రవి, నిరంజన్‌రెడ్డి, కృష్ణరెడ్డి, ఎస్సైలు, డిసిఆర్‌బి,ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

**బాలికలకు మెరుగైన**

# వైద్య చికిత్స అందించాలి

మొదటి పేజ తరువాయి...



ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని కెజిబివిలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సుల ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని తెలిపారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఐవి ఫ్లూయిడ్స్, స్టేరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇన్‌ఛార్జిగా పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకేసారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్‌ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. 53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరంపర్యవేక్షిస్తారని అన్నారు. కెజిబివి పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్‌లో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# చిట్ ఫండ్స్ మోసాలు

మొదటి పేజి తరువాయి...

వీరు ప్రజల వద్ద వ్యాపారుల వద్ద చిట్టీలు వేయించుకొని డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ అనుమతులు పొందినట్లు మాయమాటలు చెప్పుకుంటూ ప్రజల దగ్గర అనేకమంది తెలిసిన వారి దగ్గర బంధవులు వద్ద లక్ష నుండి మొదలుకొని 10 లక్షల వరకు చిట్టీలు వేస్తున్నామని తెలుపుతూ అమాయక ప్రజల నుండి డబ్బులు నెలనెల వసూలు చేస్తూ రెండు మూడు నెలలు సక్రమంగా చిట్టి వెళ్లిన వారికి ఇచ్చి,మళ్లీ చిట్టిని వెళ్లిన వారికి ఇవ్వడం లేదు.ఇదే అదునుగా అనేకంగా డబ్బులు అమాయక ప్రజల వద్ద వసూలు చేసి చిట్టీలు వెళ్లిన వారు డబ్బులు ఇవ్వక నెలలు గడిచిన తర్వాత బాధితులు గట్టిగా అడగడంతో ఏం చేయాలో తోచక చిట్టీల,చిట్‌ఫండ్స్ నిర్వాహకులు బోర్డులు తింపేసి చెప్పా పెట్టకుండా వెళ్లిపోతున్నారు.నమ్మి డబ్బులు కట్టిన బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ న్యాయం చేయాలని కోరుతున్నారు.

**కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు...:** అక్షరా చిట్‌ఫండ్స్ దీని మెయిన్ ఆఫీస్ హనుమకొండ అని చెప్తూ జగిత్యాల పట్టణంలో 2018లో బ్రాంచ్ ఆఫీస్‌ను ఓపెన్‌చేసి దాదాపు 1500 మందిని సభ్యులుగా చేర్చుకొని ఒక లక్ష నుండి 10 లక్షలు చిట్టిలు చేపించుకొని చిట్టిల గడువు అయిపోయినా కానీ చిట్టీలు ఎత్తుకొనిన వారికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుంటూ తిరుగుతున్నారని బాధితులు పేర్కొంటున్నారు.రిజిస్టర్ చిట్టి అని మేము చిట్టిలను చేస్తే ఇప్పటి వరకు కూడా ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారు.జగిత్యాల అక్షర చిట్‌ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్ అయినటువంటి వంగల తిరుపతి ఇక్కడ జగిత్యాలలో బ్రాంచి ఓపెన్ చేసాము అక్షరా చిట్‌ఫండ్స్ పొదుపు చేయండి బంగారు భవిష్యత్తును ఎంచుకోండి అని చెప్పి సభ్యులచే చిట్టీలు చేపించుకొని చిట్టిల గడువు అయిపోయినా గాని రూపాయలు ఇవ్వకుండా పబ్బం గడుపుతున్నారు.ఒక జగిత్యాల బ్రాంచ్‌లోనే దాదాపు 2 కోట్ల వరకు డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతున్నారు.ఇట్టి విషయాన్ని చిట్ రిజిస్ట్రర్‌కు ఒక విన్నపంని సమర్పించడం జరిగింది అని బాధితులు పేర్కొంటున్నారు.అట్టి ధరఖాస్తులో రిజిస్ట్రర్‌కి అక్షరకు సంబంధించిన అక్షర చిట్‌ఫండ్స్ వారి డిపాజిట్ రూపాయలు డబ్బులను వారికి ఇవ్వద్దు అని ధరఖాస్తు ఇస్తే దానిని పక్కన పెట్టి వారి డిపాజిట్ డబ్బులను యజమానులకు ఇవ్వడం జరిగిందని బాధితులు వాపోతున్నారు.రిజిస్ట్రర్ చిట్టీలు చేస్తే డబ్బులు ఎక్కడకు పోవు అని చెప్పి పొదుపు చేసుకుంటే తీరా యాజమాన్యాలు బోర్డు తిప్పేసి డబ్బులు కట్టిన సభ్యులకు ఇవ్వకుండా తప్పించుకోని తిరుగుతున్నారు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయాన్ని సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు అక్షర బాధితులు అందరూ ఫిర్యాదు చేశారు.రిజిస్టర్ చిట్టీలు కడితే 18శాతం జిఎస్టి పోగా డబ్బులు ఎక్కడికి పోవు అని కట్టితే ఇప్పుడు వరకు కూడా డబ్బులు రాకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు.గట్టిగా డబ్బులు ఇవ్వమని అడిగితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు.

### చిట్టిల డబ్బులు,డిపాజిట్ డబ్బులు చెల్లించాలి

**బి.సురేష్,జగిత్యాల**



అక్షర చిట్స్‌లో అవసరాలకు ఉపయోగపడతాయి అని పొదుపు చేసి దాచుకున్న డబ్బు చిట్టిలు ఎత్తుకొని,డిపాజిట్ చేసిన డబ్బులు సంవత్సరాలు గడువు ముగిసిన కానీ చెల్లించడం లేదు అని చిట్టిలు కట్టిన బాధితులు వాపోతున్నారు.అక్షర అధిపతి చైర్మన్ పెరల శ్రీనివాస్‌రావులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారు.వీరు కొందరు మధ్యవర్తుల ద్వారా ఇస్తాము అని చెప్పి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారు.మధ్యవర్తులు 30 శాతం వరకు సెప్టెంబర్ లోపు ఇస్తాము అని చెప్పి ఇవ్వకుండా వారు కూడా మొఖం చాటేశారు.సంవత్సరాలు గడుస్తున్నా కానీ రాకుండా ఉంటే మా పరిస్థితి ఎలా ఎలా ఉంటుందని నమ్ముకొని డబ్బులు కడితే అప్పుడు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉన్నతాధికారులు మా డబ్బులు ఇప్పించాలని కోరారు.

### డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారు

**అన్వేష్ బాధితుడు,జగిత్యాల**



మేము కట్టిన చిట్టి డబ్బులు చిట్టిఫండ్స్ అయిపోయిన కానీ చెల్లించకుండ తప్పించుకు తిరుగుతున్నారు.ఈ విషయాన్ని జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ వంగల తిరుపతిని కలిసి ఫోన్‌లో అడుగగా దురుసుగా ప్రవర్తిస్తూ మా మీదనే పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.

## శిథిలావస్థలో బాలికల సంక్షేమ హాస్టల్

మొదటి పేజి తరువాయి...

అనంతరం వారు మాట్లాడుతూ 50 ఏళ్ల నాటి సంక్షేమ హాస్టల్ మౌళిక సదుపాయాలు లేక శిథిలవస్థకు చేరుకుందని వారు అన్నారు. విద్యార్థుల సంక్షేమం మరియు విద్యకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని వారు అన్నారు. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని బాలికల సంక్షేమ హాస్టల్, 50 ఏళ్ల క్రితం నిర్మించిన భవన, ఇట్టి భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, హాస్టల్‌లోకి, కిటికిల నుండి పాములు లోపలికి వస్తున్న కిటికిలకు కనీసం జాలీలు కూడా పెట్టించలేకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. భవనంపై భాగము నుండి పెచ్చులుడి తమపై ఎప్పుడు పడతాయో అని భయం భయాందోళన మధ్య హాస్టల్లో విద్యార్థులు ఉంటున్నారన్నారు. హాస్టల్లో రెండు బోర్లు ఉన్నప్పటికి అధికారుల నిర్లక్ష్యం వలన అవి పనిచేయకపోవడంతో విద్యార్థులకు మంచనీటి సమస్య ఏర్పడుతుందన్నారు. సమస్యలతో కూడిన భవనంలో విద్యార్థుల సంక్షేమం, విద్యకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం వెంటనే విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కొత్త హాస్టల్ భవనము నిర్మించాలని వారు డిమాండ్ చేసారు. అందుకు అనుగుణంగా, వెంటనే విద్యార్థులను అద్దె భవనంలోకి తరలించాలన్నారు. ఇప్పటికే ఉన్న సైట్‌లో కొత్త భవన నిర్మాణాన్ని నిర్మించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకలు డిమాండ్ చేసారు. ఈ డిమాండ్లను అధికారులు నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, గణేష్, శివలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- ప్రజావాణికి 31 ఫిర్యాదులు**

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు,గౌతంరెడ్డితో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిస్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతంరెడ్డి,ఆర్డీవో మధుసూదన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3.ఏపిఏ ప్రాజెక్ట్ ఏరియాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

రామగిరి-ప్రభాతవార్త

సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 28 నుండి నవంబర్ 3 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం జిఎం కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారోత్సవాలను ప్రారంబించారు.అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడ పత్రికలు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడు మద్దతు తెలుపుతుందని,ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని,రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు.ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.



దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహిచడం జరుగుతుందన్నారు.సింగరేణిలో అవినీతిని పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం, అక్రమాలకు తావు లేకుండా చూసెందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా,ఎలాంటి స్వార్ధం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలమని అన్నారు.ప్రతి ఉద్యోగి బాధ్యాతాయుతంగా సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరై పని గంటలను సంపూర్తిగా సంస్థ కోసమే వినియోగించాలన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస,బాలపల్లి,పోరండ్ల,జాబితాపూర్ లలిత పరమేశ్వరి గుడి,నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జగిత్యాల అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మద్దతు గ్రేడ్ ఎ ధర రూ.2320/-,సాధారణ రకం రూ.2300/- అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొద్దుల పోచమల్లు,బేతి రాజవ్వ లక్ష్మరెడ్డి,ముప్పారపు దేవమ్మ,నీలం లక్ష్మినర్సయ్య,నాయకులు రాంశంకర్,సత్తన్న,చిర్ర నరేష్, పడిగేల గంగారెడ్డి,గుంటి గంగారాం,రాజిరెడ్డి,గంగారెడ్డి,సంఘ కార్యదర్శి గాజంగి వేణు,సంఘ సిబ్బంది రాజేష్,మల్లేష్,నవీన్,కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలి

రామగిరి-ప్రభాతవార్త



కస్తూర్బా గాంధి బాలికల వసతి ముత్తారంలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని లొంకకేసారం తాజామాజి సర్పంచ్ ఎండి.మంజూర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రంలోని కేజీబీవీ లో చదువుతున్న రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి చెందిన కారుపాకల అర్ష (8వ తరగతి)విద్యార్థినిని ఎండి.మంజూర్ సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా అస్వస్థతకు గురైన బాలికలందరూ పూర్తిగా కోలుకునే వరకు వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# పార్థివ దేహానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోడ ప్రకాష్ రెడ్డి భార్య మరణించగా, సోమవారం మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆమె మృతదేహానికి సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షులు చెనవేన శ్రీనివాస్, చెనవేన సాయి కుమార్ తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ బ్యాడ్మింటన్ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థిని అనూహ్య

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థిని యం.అనూహ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం జరిగిన జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ఐ (యు-17) బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొంది,ఈనెల 29 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని చెంగిచెర్లలో జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ (యు-17) బ్యాడ్మింటెన్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరికిరణ్‌రావు, విద్యార్థినిని అభినందించి,రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనారోగ్యంతో దంపతుల ఆత్మహత్య

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం నాగారం గ్రామంలో సోమవారం విషాదం చోటుచేసుకకుంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో గ్రామానికి చెందిన బొడిగె శంకర్‌గౌడ్, అతని బార్య సుజాత బాధపడుతున్నారు. కాగా సోమవారం ఇంట్లో ఎవరులేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతులకు ఒక కుమార్తె ఉంది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటన గ్రామంలో విషాదం నింపింది.

# రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలో అడవిసోమన్‌పల్లి శివారులో ద్విచక్రవానంపై వస్తున్న దంపతులను లారీ ఢీకొనటంతో అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన వివాహిత శైలజ (23) అక్కడికక్కడే మృతి చెందింది. అడవిసోమన్‌పల్లి గ్రామ శివారులోకి రాగానే వెనుకనుండి లారీ వచ్చి డీకొనటంతో శైలజ మృతిచెందింది. భర్త సెగ్గెం రాహూల్‌కు తీవ్రంగా గాయాలైయ్యాయి. కాగా అధిక స్పీడ్‌తో వెలుతున్న లారీలను అరికట్టాలని భాదిత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. భాదిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు భాదితులను ఓదార్చి న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేసు_్తన్నారు.

# గంజాయిని తరలిస్తున్న ఇరువురి వ్యక్తులపై కేసు నమోదు

ధర్మపురి,ప్రభాతవార్త :

గంజాయిని వినియోగించడమే కాకుండా ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నించిన ఇరువురి యువకులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం మగ్గిడి గ్రామానికి చెందిన సల్లూరి నరేష్,మంచిర్యాల జిల్లా,జన్నారం గ్రామానికి చెందిన జున్నోజు రాజేష్‌లు గంజాయికి అలువాటు పడి దాన్ని తాగడమే కాకుండా,డబ్బులకోసం ఇతరులకు విక్రయిస్తున్నారు.ధర్మపురి మండల కేంద్రంలోని పటేల్ గార్డెన్ వద్ద సదరు యువకులు,ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నించగా,సమాచారం అందుకున్న తమ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగింది.వారి నుండి 500 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకొని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మంత్రికి సీతారామస్వామి చిత్ర పటాన్ని అందజేసిన బేగంపేట గ్రామస్తులు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం సెంటినరికాలని లోని ఆర్జీ-3,జీఎం కార్యాలయం ఎదురుగా సోమవారం ఎకో పార్కు పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా లోని రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతామని ఖిల్లా అభివృద్ధి కోసం 5 కోట్ల నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకోని బేగంపేట గ్రామ కాంగ్రేస్ నాయకులు పన్నూరు చౌరస్తాలో శ్రీధర్‌బాబు ను కలిసి రామగిరి సీతారామస్వామి చిత్ర పటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ ప్రజలు తాగుబోతులా సంజయ్..?

**-జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు తాగుబోతు లాగా కనబడుతున్నారా సంజయ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్ ఒక మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ సమాజం మీకు తాగుబోతులాగా కనిపిస్తున్నారని ఎమె ్మల్యేను నిలదీశారు.



ఇళ్లలో కుటుంబ సభ్యులందరూ కూర్చుని తాగే సంస్కృతి మీకు ఉందేమో కానీ తెలంగాణ సమాజానికి దీన్ని అంట కట్టికండన్నారు. విలేకర్ల పట్ల ఎందకు ఉద్రేకంగా ప్రవరిస్తున్నాడో ఎమె ్మల్యే సంజయ్‌కు అర్థం కావడం లేదని, మానసిక రుగ్మతను బయటపెట్టుకున్నారన్నారు. ఇటీవల మెట్‌పల్లికి చెందిన ఒక వైద్యుడు చెప్పిన విషయం జువ్వాడి కృష్ణారావు చెబుతూ కోరుట్ల ఎమె ్మల్యేకు మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడని, ఒకే విషయాన్ని పలు సందరా ్భల్లో పలుమార్లు చెబుతూ పలుమార్లు ఖండిస్తూ ఉంటాడని, కొన్ని విషయాల పట్ల ఉద్రేకంగా ఊగిపోతుం టాడన్నారు. ఎమె ్మల్యే సంజయ్ ఇష్టవచ్చినట్లు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజల పరువు తీయవద్దని ఎమె ్మల్యేకు హితవు పలికాడు.

# ఎల్ఐసీ పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలంటూ ఏజెంట్ల గేట్ ధర్నా

చిగురుమామిడి, ప్రభాతవార్త



ఎల్ఐసీ అన్ని పాలసీల ప్రీమియంపై ప్రభుత్వం విధించే జీఎస్టీని వెంటనే తొలగించాలని, పాలసీలపై బోనస్ రేట్ పెంచాలని, పాలసీ హోల్డర్ తీసుకున్న లోన్‌పై వడ్డీ రేట్లను కూడా తగ్గించాలని కోరుతూ హుస్నాబాద్ బ్రాంచీ ఎల్ఐసీ ఏజెంట్లు సోమవారం రోజున మధ్యాహ్నం సమయంలో గంట పాటు లియాఫీ ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం (లియాఫీ) అధ్యక్షుడు పొల్సాని బాపురావు, ప్రధాన కార్యదర్శి వేముల వీరస్వామిలు మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నుండి ఎల్ఐసీ పాలసీలపై చేసిన స్వల్ప మార్పులను వెంటనే అమలు చేయవద్దని, లక్ష రూపాయల పాలసీలను యథావిధిగా కొనసాగించాలని, మధ్యతరగతి ప్రజలకు లక్ష రూపాయల పాలసీ అనుకూలంగా ఉంటుందని, అన్ని వర్గాల వారికి అనువైన పాలసీలను తీసుకురావాలని వారు కోరారు. ఈ నెలలో గత మూడు వారాల నుండి మధ్యాహ్నం సమయంలో ఈ గేట్ ధర్నా కొనసాగిస్తున్నామన్నారు. ఏజెంట్ల, పాలసీదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఆల్ ఇండియా లియాఫీ నాయకుల పిలుపు మేరకు గత మూడు వారాల పాటు కొనసాగిన ఈ గేట్ ధర్నా విజయవంతంలో పాల్గొన్న ఏజెంట్ మిత్రులకు హుస్నాబాద్ లియాఫీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లియాఫీ కోశాధికారి కొమురెల్లి, సీనియర్ ఏజెంటు మిత్రులు దూడం నాగభూషణం, దొడ్డి ప్రేమ్‌కుమార్, అన్నాడి మల్లారెడ్డి, కర్ర దామోదర్, రామాచారి, గట్టు రాములు, లింగారెడ్డి, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, నారోజు రవీందర్, అక్కు ప్రభాకర్, జాగిరి రాజు, మావురపు రాజు, తుమ్మ సత్తయ్య, పత్తెం రమేష్, దేవయ్య, పుల్లూరి రాజు, బొందయ్య, సదాచారి, బియాబానీ, అనగోని రమేష్, బందెల శ్రీనివాస్, రాజు, చందర్, గడిపె శ్రీధర్, యామ మహిపాల్, తిరుపతి, శైలజ, స్వాతి, సరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమాచారం, సమయం ఇవ్వకుండా కూల్చడం దుర్మార్గం

### - న్యాయం చేయకపోతే జిఎం కార్యాలయం ముట్టడిస్తాం - మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని హనుమాన్ నగర్, శివాజీనగర్, గాంధీ నగర్, ఓల్డ్ అశోక్ టాకీస్ తదితర ఏరియాల్లో చిరు వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్న వ్యాపారులకు ముందస్తు సమాచారం లేకుండా, వారికి ఎలాంటి సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి దుకాణాలను కూల్చడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖనిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులను ఇబ్బంది పెడుతుందని, పూట గడవటం కోసం ఇతర ప్రాంతాల నుంచి ఎన్నో సంవత్సరాల క్రితం ఇక్కడకి వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న వారి జీవితాలు అగమ్య గోచరంగా, గంధరగోళంగా మారాయని, సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా చూడాలని, లేదంటే బిఆర ఎస్ పార్టీ చిరు వ్యాపారులకు అండగా నిలుస్తుందని అన్నారు. వారి తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. చిరు వ్యాపారస్తులకు న్యాయం జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడు తామని, జిఎం కారా ్యలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ



మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిలి, చెలకలపల్లి శ్రీనివాస్, అడప శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, మహేందర్, శేషగిరి వెంకన్న, చింటూ, నిట్టూరి రాజు, నీరటి శ్రీనివాస్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, మహేందర్, శేషగిరి తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతి

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని దావన్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామంలో సుమారు 5వేల క్వింటాల వరి సాగు చేయబడుతుందని, గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం విక్రయించడానికి ఐకేపీ సెంటర్ మంజూరీ చేయడానికి నిరాకరించారని, పండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అభ్యంతరం లేకుండా ఐకేపీ సెంటర్ మంజూరీ చేయించాలని రైతులు కోరారు.



# . రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కోరుట్ల వార్త



## కోరుట్ల ఆర్డీఓగా జివాకర్‌రెడ్డి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

కోరుట్ల రెవెన్యూ డివిజినల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ ఎల్.జివాకర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కొరకు వేయిటింగ్ లిస్టులో ఉన్న జివాకర్‌ను కోరుట్లకు కేటాయించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎలక్షన్ సందర్భంగా పోటీ చేస్తున్న స్వతం త్ర అభ్యర్థి న్యామతాబాద్ జనార్ధన్ పట్టణంలోని కుల సంఘ సభ్యులను కలిసి ఓటరు నమోదు గురించి అవగాహన కల్పించారు. పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కుల బంధవులంతా ఐక్యంగాఉండి మన ఉనికి చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెకటికె సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి

మేడిపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూఎస్ మేడిపల్లి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన 4 డీఏలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, పీఆర్సీ రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని తహశీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సందెల మల్హాల్‌రావు, ప్రధాన కార్యదరి ్శ మునీందర్, టీపీయూఎస్ సంఘ బాధ్యులు శ్రీధర్, అశోక్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని విలయతాబాద్ గ్రామంలోని రహదారి గుండా ఆనుకొని ఉన్న చెట్లను గుర్తు తెలియని వ్యక్తం నరికేశారు. ఉపాధి హామి కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు రహదారికి ఇరువైపులా పెరిగి వృక్షల్లా మారాయన్నారు. హనుమాన్ ఆలయం దగ్గర ఇళ్లకు దగ్గరలో రోడ్డుకు ఇరువైపుల వున ్న చెట్లను ఎవరో వ్యక్తులు నరికి రోడ్డు పక్కనే పడేశారని, చెట్లను నరికిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

# పెండింగ్ డిఏలు,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను ఈ కుబీర్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహధ్యాక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు డిమాండ్ చేశారు.తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జగిత్యాల అర్బన్ మండల తహశీల్దార్ రామ్మోహన్ రూరల్ డిప్యూటీ తహశీల్దార్ కార్తీక్ రెడ్డిల ద్వారా వినతిపత్రాలు సమర్పించడం జరిగింది.ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఉన్న బిల్లులు విడుదల కాకపోవడంతో అత్యవసరాలకు ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులు అందడం లేదని వాపోయారు.వెంటనే విడుదల చేయడంతో పాటు పిఆర్సీ కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తపస్ జగిత్యాల పట్టణ



మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాజేంధర్,రామకృష్ణ,రాజేశ్వర్,రమేష్,మహిపాల్‌రెడ్డి, జివి. రామకృష్ణ,రాజశేఖర్‌శర్మ,దేవరకొండ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# డా.గురువారెడ్డిని అభినందించిన వైద్య బృందం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



ఐఎంఎ రాష్ట్ర,ఉపాధ్యాక్షులుగా ప్రముఖ డాక్టర్ గురువారెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్-2 ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డా.గురువారెడ్డి ఎన్నిక కాగా ఆయనకు పలువురు అభినందించారు. డా.గురువారెడ్డిని జగిత్యాలకు చెందిన ఐఎంఎ డాక్టర్లు,ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్లు జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, మహిళా కాంగ్రెష్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,జగిత్యాల క్లబ్ కార్యదర్శి పుప్పాల అశోక్,కౌన్సిలర్ నక్క జీవన్,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేంధర్,అల్లా సరితా,రమేష్‌రావు,బింగి రవి,రేపెల్లె హరికృష్ణ,జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమాటాల శ్రీనివాస్,చిట్ల అంజన్న, చిట్ల లత,నాగిరెడ్డి,రజిత,కూచన నాగజ్యోతి, ఎన్నం మంజూల,తదితరులు అభినందించారు.

# పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

**టీ.పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
పదవి విరమణ ఉద్యోగుల,ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 8 మాసాల నుంచి అందక పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, సత్వరం చెల్లించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డి.ఎ,పిఆర్సీ,ప్రత్యేక ఆరోగ్య స్కీం ఇతర సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. దీపావళి పండుగ దృష్ట్యా పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని,అన్ని సమస్యలు పరిష్కరించాలని తమ టిపిసిఎ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తమ రాష్ట్ర ప్రతినిధులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు,సహాయ అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండల రూరల్ మండలంలో ఆయా గ్రామాల్లో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది. వెల్దుర్తి,పొలాస,నర్సింగాపూర్,గుల్లపేట,తకళ్లపల్లి,వంజరిపల్లి,తాటిపల్లి,మోరపల్లిలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ఎపిఎం ఎవోఎస్ సిసిఎస్ జిపి సెక్రెటరీలచే ప్రారంభించడం జరిగింది. వివోఏలు,వివో అధ్యక్షురాలు వివో సభ్యులు రైతులు హాజరయ్యారు.

# నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో గొల్లపల్లి మండలంలో నిర్వహించిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపిడివో సామ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గొల్లపల్లి మండలంలోని గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ చేసి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని మండలంలో ఉపాధి హామీ నిధులతో నిర్వహించిన పనులు గురించి ఉదయం 9 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో రామిరెడ్డి తెలిపారు

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లికొండ సంతోష్‌కుమార్ ప్రధాన కార్యదర్శిగా డి.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యాక్షులుగా ఎన్.వెంకటరమణ, ఎస్,మౌనిక, కోశాధి కారిగా ఎం.అరుణ్‌కుమార్,సంయుక్త కార్యద ర్శులుగా టి.నితీష్,ఎల్.మధు, బి.సంతోష్, కార్యవర్గ సభ్యులుగా రాంప్రసాద్ శివలాలు వేణు రాజును ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు పల్లికొండ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలు గ్రామాలలో మండలాలాలో ఆన్‌లైన్ సేవలు,ఇతర పనుల కంప్యూటీకరణలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాత్ర కీలకం అని తెలిపారు.ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు.

# యోగా ధ్యాన్యంతో ఏకాగ్రత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
యోగ,ధ్యాన ప్రక్రియలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ మంచాల కృష్ణ అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్,రెడ్‌క్రాస్ సొసైటీ,ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు ఐదు రోజుల పాటు నిర్వహించే యోగా,ధ్యాన శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు.యోగా,ధ్యాన్య ప్రక్రియల ద్వారా మానసిక ఒత్తిడిలను తొలగలించుకొని ఆనందకరమైన,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంభించే పద్దతులను మెడిటేషన్ ట్రైనర్ సిస్టర్ రమ విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు టీషర్టులు,క్యాపులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ తిరుపతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొట్టాల తిరుపతిరెడ్డి,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆప్ ఇండియా వారి నిర్వహించబడిన కరాటే పోటీలో జగిత్యాల పవన్ కరాటే అకాడమికీ చెందిన విద్యార్థి విద్యార్థులు అండర్ 14 విభాగంలో (-20) కేటగిరిలో మణిదీప్,(-50) క్యాటగిరీలో అబ్దుల్ ముజిల్,బంగారు పతకాలు సాధించారు.అండర్ 17 విభాగంలో (-35) పి.శ్రీజ (-40) ఎం.రక్షిత,(-50) విభాగంలో డి.శివ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జరిగినటువంటి కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించడం జరిగింది.జగిత్యాలకు 10 బంగారు పతకాలు రావడం,వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం అన్నారు.జగిత్యాల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లపు మొగిలి,శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోచ్ ఆరుముళ్ల పవన్,అబ్దుల్ ముఫీస్,మార్చ ఆకాష్,కార్తీక్,వికాస్‌రావు,వెంకన్న,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జిల్లాలోని పలు గ్రామంలో దళితులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి దళితులకు న్యాయం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు సోమవారం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం,ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్,జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేంధర్,నాయకులు సంగేపు ముత్తు,సుద్దాల విజయ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను విడుదల చేయాలంటూ వినతిపత్రం

**ధర్మపురి,ప్రభాతవార్త :**
సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సీ కమిటీ నివేదికను ప్రభుత్వం తెప్పించుకొని దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు రొట్టె శ్రీనివాస్,బండి మహేష్,కాశెట్టి శ్రీనివాస్,కనపర్తి సంతోష్,శ్రీనివాసరావు,రవి,ప్రవీణ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నవభారత నిర్మాణం కోసం బీజేపీలో చేరండి

**- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త : నవభారత నిర్మాణం కోసం, దేశ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న భారతీయ జనతా పార్టీలో ప్రజలు సభ్యత్వం తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ నిర్వహించారు. అనంతరం మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మేకపాటి ప్రకాష్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా, దేశం నలుమూలల బలపరుస్తున్నారని, నరేంద్ర మోడీతోనే సుసంపన్నమైన, సమర్థవంతమైన, శక్తివంతమైన, సురక్షితమైన ఉగ్రవాద రహిత దేశంగా భారతదేశం అవతరించిందని అన్నారు. మోడీతోనే దేశ అభివృద్ది సాధ్యమని, దేశ ప్రజలందరూ భావిస్తున్నారని ఈ దేశంలో అనేక సంవత్సరాల నుంచి అసాధ్యం అనుకున్న రామమందిర నిర్మాణం ఆర్టికల్ 370 రద్దు లాంటి అసాధ్యం అనుకున్న పనులను మోడీ సాధ్యం చేసి చూపించారన్నారు. భారతీయ జనతా పార్టీ మూల సిద్దాంతమైన అంత్యోదయ సిద్దాంతం ఏకాత్మత మానవతాదర్శనం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, రుద్ర శ్రీనివాస్, వడ్డేపల్లి శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి బాబు, బోగ గంగాధర్, కాటిపల్లి సురేష్‌రెడ్డి,దొనికెల నవీన్, చుక్క సాగర్, మేడిచెల్మల రవి తదితరులు పాల్గొన్నారు.



# ఇడబ్ల్యూఎస్ జీవో 29 రాజ్యాంగం వ్యతిరేకమైంది

**- జాతీయ నేత దాస్ రాం నాయక్**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



దేశంలోని బహుజనుల ఏకైక అంతర్జాతీయ సంస్థ అయిన బామ్ సేఫ్ భారత యువ మోర్చా (బిఎంఎం) ఆధ్వర్యంలో ఇడబ్ల్యూఎస్ జీవో 29, స్వతంత్రంనాటి నుంచి ఇప్పటి వరకు బీసీల కుల గణన ఎందుక జరుగలేదు? అనే అంశాలపై ఆదివారం మెట్‌పల్లిలోని డీలక్స్ హాల్లో సదస్సు నిర్వహించారు. స్వతంత్ర్యం నుంచి నేటి వరకు కేంద్రంలో అగ్రవర్ణ మనువాద రాజకీయ పార్టీలే రాజనం ఏలుతున్నాయి అనడానికి ఇడబ్ల్యూఎస్ బిల్లును అమలుపర్చడమే, మరో వైపు తమయ అత్యధిక సంఖ్యగల బీసీల కులగణన జరగకపోవడం మరో కారణమని సదస్సుకు ప్రధాన వక్తగా విచ్చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ ఆరోపించారు. మేమెంత మందిమో మాకంతా వాట అనే న్యాయబద్ద సూత్రంపై తాము వంద శాతం రిజర్వేషన్స్‌ను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇడబ్ల్యూఎస్ అనే తమ బీసీల గొంతు కోయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ హయంలో జీవో 29, అంతకన్నా ముందు బీఆర్ఎస్ హయంలో ఈవో 40లు తమ బీసీల పట్ల అదే మోసపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు విటినన్నిటికి విరుద్దంగా బాస్ సేఫ్ బ్యానర్ క్రింద దేశ వ్యాప్తంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముంబైకర్ల టీం నాయక్ ఆయన సతీమణి శాంతి నాయక్‌కు నీలి కండువా కప్పి ఘనంగా సన్మానించారు. సభకు అధ్యక్షత బీఎంఎం అధ్యక్షులు దయ్య రఘువీర్ సభకు అధ్యక్షత వహించగా బామ్‌సేఫ్ రాష్ట్ర నేత న్యాయవాది దయ్య రాజారాం, మాజీ ప్రొఫెసర్ తుల రాజేందర్, బీసీ నేత అడ్వకేట్ కోటగిరి వెంకటస్వామి, గన్నారపు శంకర్, అడ్వకేట్ బీసీ నాయకురాలు నాగ నిర్మల, మైనార్టీ నేత షకీర్, బీఎంఎం రాష్ట్ర నేత సోమిడి శ్యామ్, రిటైర్డ్ టీచర్ రాసా భూమన్న, సోమిడి మహేందర్, బర్ల రమేష్, పాండురంగ పద్మశాలి పాల్గొని ఉపన్యసించారు.

# రుడా ఏర్పాటుతో సమగ్రంగా అభివృద్ధి

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీక అరుణ్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థతోపాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, 198 గ్రామాలు విలీనం చేస్తూ రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 165 జారీ చేసింది, దీంతో సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీక అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుడా ఏర్పాటు వల్ల పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా రామగుండం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పని చేస్తున్నారని, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి మేరకు స్పందించి రుడా ఏర్పాటుకు జీవో 165 జారీ చేసిన ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోటగిరి పాపయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోటగిరి పాపయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఆసంపల్లి నారాయణ సోమవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఆసంపల్లి నారాయణ, సహకరించిన నాయకులు రఘుపతి, యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి తడగొండ నర్సయ్యలకు పాపయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

**- ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్‌సి అమలు చేసి, వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతి పత్రాన్ని అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపల్లి రవీందర్ మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు తదితర డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. కార్మికులను రెగ్యూలర్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడిపల్లి తిరుపతి, అశోక్, ముస్తాఫా, దూడిశెట్టి రాజేశం, తిరుపతి కార్మికులు పాల్గొన్నారు.

# డిఎ,పిఆర్‌సీపై తహశీల్దార్‌కు వినతి

ఇనుగుర్తి,అక్టోబర్ 28, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ డిఎ,పిఆర్‌సీలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరుతూ టిపియుఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్షలో బాగంగా సోమవారం తహశీల్దార్ కార్యలయంలో అర్‌ఐ నరసింహారావుకు వినతి పత్రం అందచేశారు.

## మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్‌ను కలిసిన సుతారి రాజేందర్

మల్లాపూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్‌ను జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ గారిని కలిసినా కోరుట్ల నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం కో ఆర్డినేటర్ డా. సుతారి రాజేందర్, వచ్చే నెల 8న తన సోదరుడు వివాహం జగిత్యాలలో జరగనున్న సందర్భంగా జిల్లాలోని మున్నూరు కాపు సంఘం పెద్ద మనుష్యులకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కోఆర్డినేటర్ బోనగిరి మల్లారెడ్డి, జిల్లా కుల సంఘం పెద్దలు లక్ష్మీనారాయణ, సాయిని పాపన్న, నంచర్ల శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటానికి యువత సిద్ధం కావాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటానికి యువత సిద్ధం కావాలని ఎఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ పిలుపునిచ్చారు.




ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ రెండవ రోజు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఎ ప్రభుత్వం దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పాలన కొనసాగిస్తుందని, దీనికి వ్యతిరేకంగా దేశ యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు 26ల జిల్లాల ప్రతినిధులు హాజరై వర్క్‌షాప్‌లో అనేక క్లాసులు విని, రేపటి ఉద్యమానికి సన్నద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వలీవులా కాద్రి అధ్యక్షత వహించగా, నాయకులు ధర్మేంద్ర, నిర్లకంటి శ్రీకాంత్, లింగం, రవి, ఆరెపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య, శంకర్ తదితరులున్నారు.

# రిటైర్డు కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్ తేదీ ప్రకటించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పని చేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, దీపావళి బోనస్ ఇచ్చే తేదీని ప్రకటించాలని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. సంఘం ఆర్జీ 1 డివిజన్ కమిటీ సమావేశం గోదావరిఖని గాంధీ నగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే సర్వీస్‌లో ఉన్న కార్మికులందరికీ పండుగల ముందు చెల్లించాలని, సర్వీసులో ఉన్న కార్మికులకు చెల్లించే ముందు రిటైర్డు కార్మికులను అసలు పట్టించుకోలేదని అన్నారు. ఇది ఎంత వరకు సమంజసమని సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆ తేదీని వెంటనే ప్రకటించి కార్మికులందరకు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఈ.నరేష్, చిలుక శంకర్, ఎం.కొమురయ్య, ఎంసి బాబు, పి.మొండయ్య, ఐ.సాంబయ్య, ఎ.చంద్రయ్య, జనార్దన్, మల్లేశం తదితరులున్నారు.

# పోలీస్ అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**- జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పోలీస్ అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణల వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఘట్ నుండి అంబెద్కర్ చౌరస్తా,గాంధి చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘట్ వరకు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా క్షేమం కోసం పని చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని అన్నారు. మానసికంగా శారీరకంగా దృడంగా ఉండడానికి వాకింగ్ వ్యాయమం చేయాలని అన్నారు. క్రీడల మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. యువత చెడు మార్గల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు



ఎస్పి చంద్రయ్య, సిఐలు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్ఐలు యాదగిరి,రమేష్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎన్నికల్లో అడగోలు హామిలు నేరవెర్చని కాంగ్రెస్ పార్టీ - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రైతు బందు, రైతు భరోసా ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ మోసం చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య అన్నారు. సోమవరం జిల్లా తెలంగాణ భవనంలో నిర్వహించిన సమవేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులను,నిరుద్యోగులను,మోసం చేస్తు కాలయాపాన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ బావమరిది గృహ ప్రవేశం చేసుకుంటే ప్రభుత్వం తప్పుడు ప్రచారం కేసులు పెడుతుందని అన్నారు.ఇంటిలో చిన్న దావాతు చేసుకుంటే డ్రగ్స్ తీసుకోవడం జరుగుతుందని కేసులు పెడుతున్నారని అన్నారు. కేటిఆర్‌ని అరెస్టు చేయాలని చోటమెటా నాయకులు నోరు పడెసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలలోనే ప్రజలు విశ్వసం కోల్పవడం జరిగిందని అన్నారు.ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ అత్యదిక మెజారిటీ వస్తుందని అన్నారు. ఇంటి పార్టీని కాంగ్రెస్,బిజెపి రాజకీయం చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో అడ్డగోలు హామిలు,ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం అయ్యారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, శంకరయ్య,రవి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు జగదాంబ తండా, దేశాయిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, లేనిపోని మాటలు విని రైతులు మోస పోవద్దన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సింగిల్ విండో కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటి, సింగిల్ విండో డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ప్రభాకర్, విఠల్, రాజనర్సు, మల్యాల రాజువీర్, సోషల్ మీడియా కన్వినర్ గౌరి



శంకర్, నాయకులు లచ్చయ్యలతో పాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు భూమి కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరుతూ సోమవారం రైతులు తహసీల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం అందచేశారు. కొనుగోలు కేంద్రాలకు స్థలం లేకపోవడంతో రైతులు పండించిన ధాన్యపు రాశులు రోడ్డుపై పోయాల్సిన పరిస్థితి నెలకొనివుందని తెలిపారు. రోడ్డుపై పోసిన ధాన్యపు రాశులతో ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని వినతిపత్రంలో వివరించారు. రోడ్డుపై కుప్పలు పోసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని రైతులు పండించిన వరి ధాన్యానికి శాశ్వత పరిష్కారం జరిగేలా ప్రభుత్వ భూమి కేటాయించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్ 104 కాకుల గుట్టలో రైతులకు సరిపోయేంత భూమి ఉన్నందున పది ఎకరాల భూమి రైతులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, రైతులు లక్కిరెడ్డి సత్యంరెడ్డి, కోటయ్యగారి కృష్ణరెడ్డి, లక్కిరెడ్డి రాజిరెడ్డి, ఎగదండి మహేష్, లింగారెడ్డిగారి నరేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బోయన్నగారి రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గొల్లపల్లి మండలంలోని శంకర్‌రావుపేట,వెంగళాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, రాజేశ్వర్,కాశారపు అరవింద్, నాయకులు కొంద్ర గంగారెడ్డి, తిరుపతిరెడ్డి, సుద్దాల శేఖర్, విజయ్, డిపిఎం మల్లేశం,ఎపిఎం త్రివేణి,సిసి మల్లేశం, వివోఎలు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.






# బెటాలియం సిబ్బంది అరుగురుపై వేటు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని సర్దాపూర్ 17వ బెటాలియం అరుగురు పోలీస్ సిబ్బందిపై ఏడిజి సంజయ్ సస్పెన్షన్, సర్వీస్ నుండి తోలగిస్తున్నట్లు సోమవారం ఉత్తర్వులు జారి చేశారు. బెటాలియంలోని ఏఆర్ఎస్ఐ సాయిరామ్, కానిస్టేబుల్స్, లక్ష్మినారాయణ,కరుణాకర్, వంశీ,అశోక్, శ్రీనివాస్, సర్వీస్ నుండి తోలగించడం జరిగిందని అన్నారు టిజిఎస్పి నిబందనలకు విరుద్దంగా అందోళనలు చేయడంతో టిజిఎస్పి నుండి ఉత్తర్వులు జారి చేశారు. క్రమ శిక్షణ ముఖ్యమని సమస్యలను దర్బర్‌లో సూపరింటెండెంట్‌లతో చర్చించుకోవాలి విర్దుంగా రోడ్డపై ధర్నాలు నిరసనలు తెలపడం టిజిఎస్పి కి క్రమశిక్షణ ముఖ్యమని ఉత్తర్వులో అధికారులు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కరం చూపాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరం చూపాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 154 దరఖాస్తులను కలెక్టరన సందీప్ కుమార్ ఝ స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. సమస్యలు ఉంటే బాధితులకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా అభాగ్యుల ఆశ్రమ వృద్ధులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల ఆశ్రమ వృద్ధులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆశ్రమంలోని 25మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం మందులు అందచేశారు. కార్యక్రమంలో మా వృద్ధాశ్రమ నిర్వహకులు మల్లుగారి నర్సాగౌడ్, లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, నేత్ర వైద్య నిపుణులు ప్రకాష్, సీహెచ్ఓ రమేష్, వైద్యులు అఖిల్, ఎఎన్ఎం విజయలతో ఆశ వర్కర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన చీపెల్లి లచ్చవ్వ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కెజిల బియ్యం అందించిన మాజీ వార్డు సభ్యులు గురిజెల బుచ్చిరెడ్డి.గొల్లపల్లి గ్రామ పంచాయతీలో 30 సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు పారిశుద్య కార్మికురాలుగా సేవలందించిందని లచ్చవ్వ మృతి పట్ల మాజీ వార్డు సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల జగన్,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చు**

**- రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం**

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.

రక్తదానం ప్రాణదానంతో సమానమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో సోమవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై రిబ్బన్ కట్ చేసి, అనంతరం పోలీసు అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అమరవీరుల స్మరించుకుంటూ సమాజం కోసం, దేశం కోసం, భావి తరాల కోసం, సమాజ శ్రేయస్సు కోసం ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాలు వెల కట్టలేనివని సిపి అన్నారు. అమరులైన పోలీసులను స్మరించుకుంటూ ఈ నెల 21 నుంచి అక్టోబర్ 31 వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమిషనరేట్‌లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని అన్నారు. అన్నింటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక తల సేమియాతో, రోడ్డు ప్రమాదాలతో ఎంతో మంది ప్రాణాలు కొల్పోతున్నారని, ముఖ్యంగా యువత సాటి మనుషులుగా మానవత్వంతో ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ ప్రదేశంలో ఆ వ్యక్తులను వదిలేసి వెళ్లకుండా సాటి మనషిగా సహాయం అందించే దిశగా ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరినీ సిపి అభినందించారు. శిబిరంలో పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు రక్తదానం చేశారు. వీరితోపాటు స్థానిక యువత 400 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడంతో ఎంతో అభినందనీయమని, హర్షం వ్యక్తం చేశారు. సిపి రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, స్వామి, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్, శ్రీధర్, సిబ్బంది, లయన్స్ క్లబ్ మెంబర్స్ రాజగోపాల్ రావు, కంకటి శ్రీనివాస్, న్యాయవాది సంపత్ రావు తదితరులున్నారు.






# డేంజర్ జోన్‌లో ఉన్నాము మమ్మల్ని సురక్షిత ప్రాంతానికి తరలించండి

**- మంత్రి శ్రీధర్‌బాబుకు భూనిర్వాసితుల వేడుకోలు**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని మల్హార్‌మండలం తాడిచెర్ల కాపురం గ్రామాల ప్రజలు జెన్‌కో సంస్థల బొగ్గు తవ్వకాల ప్రాంతానికి దగ్గర ఉండి డేంజర్ జోన్‌లో మా నివాసాలు ఉన్నాయని మమ్మల్ని సురక్షిత ప్రాంతానికి తరలించండి అంటూ సోమవారం కాపురం గ్రామ భూనిర్వాసితులు రాష్ట్ర మం త్రి శ్రీధర్‌బాబును వేడుకున్నారు. మంథనిలో ఒక కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్‌బాబును భూనిర్వాసితుల హక్కుల సాదన పోరాట కమిటీ పక్షాన వారు మంత్రికి వారి సమస్యలను వివరించారు. జెన్కొ బోగ్గు తవ్వకాలకు అతి సమీపంలో ఉండటంతో తాము బాస్టింగ్ సమయంలో భయాందోళనకు గురవుతున్నామని వారు



పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఒపెన్‌కాస్టు ప్రారంభమై 7సంవత్సరాలు గడుస్తున్నను మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదని తాము నివాసం ఉంటున్న ఇండ్లు బ్లాస్టింగ్ ధాటికి తట్టుకోలేక బీటలు వారుతున్నాయని ఒకటి రెండుఇండు ్ల నేలమట్టమయ్యాయని వారు తెలిపారు. అదేవిధంగా బ్లాస్టింగ్ తరువాత వచ్చే దుర్వాసన భరించలేకుండా ఉందని దీని వలన చిన్నపిల్లలు, వృద్దులు శ్వాసకోస వ్యాధులతో అనారోగ్యానికి గురవుతున్నారని వారు పేరొ ్కన్నారు. భూములు కోల్పోయి ఉపాధి లేక ఖాళీగా ఉన్నామని మాకు జెన్‌కో ఇవ్వాలని కోరారు. ఎంఎంఆర్ కంపెనీలో పనిచే ఉదో ్యగులు శ్రమదోపిడికి గురవుతున్నారని తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువ పనిగంటలు చేయించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దీనిలో కార్మికులు ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని భూ నిర్వాసితులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటూ ఎంఎంఆర్ కంపెనీలో పనిచేసే వారికి జీతాలు పెంచే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్‌కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి, కార్యదర్శి తాండ్ర సంతోష్ కుమార్, సభ్యులు పులిగంటి శారద, ఇందారపు ఎల్లయ్య, ఇందారపు రాజపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

*పెగడపల్లి అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధే ్యయం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని బతికపల్లి, రాములపల్లి గ్రామాలలో ఐకెపి అధ్వర్యంలో, నంచర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తామని, గత ప్రభుత్వాలు చేసిన తప్పులు చేయమని, కటింగ్ లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఎవరు మిల్లర్ల దగ్గరికి వెళ్లవలసిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరైనా ధాన్యం తుకాంలో కటింగ్ చేస్తే తనకు సమాచారం ఇవ ్వలని వారిపై చర్యలు తీసుకుంటమన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిని వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి రూ. ఐదు వందల బోనస్ ప్రభుత్వం అందిస్తు ందన్నారు. రైతులను రాజులను చేసేందకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపీ ఏపీయం సమత, నంచర్ల సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ తాటిపర్తి శోభరాణి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు సంది మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఎలగొండ క్రిష్ణహరి, ఇస్లావత్ రవినాయక్, ఆమిరిశెట్టి మల్లారెడ్డి, తడగొండ రాజు, చెట్ల కిషన్, పురుషోత్తం అనీల్ గౌడ్, కుంచె రాజేంధర్, తిరుపతి రెడ్డి, దీకొండ మహేంధర్, రాజేంధర్, జలపతి, కట్ల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, డప్పు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మంథని ప్రాంతం టూరిజం ద్వార మరింత అభివృద్ధి

**- రామగిరి ఖిల్లా అభివృద్ధి రూ.5కోట్లు మంజూరు**


**- మంథని గోదావరి నదిలో ఘాట్ల నిర్మాణానికి రూ.2కోట్లు**

**- రాష్ట ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో టూరిజం ద్వార అవసరమైన నిధులను సమకూరుస్తూ టూరిజం అభివృద్ధి చేసేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం మంథనిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన వెల్లడించారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా టూరిజం అభివృద్ధికి రూ. 5కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అదేవిధంగా మంథని గోదావరి తీరంలో రూ. 2కోట్లను ఆధునాతమైన ఘాట్ల నిర్మాణం చేపట్టనున్నామని ఇవి టూరిజం అభివృద్ధిలో భాగంగా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రామగిరి ఖిల్లా అబివృద్ధి కోసం గతంలో కేంద్రం నిధులు మంజూరు చేస్తానని చెప్పి ఇంతవరకు ఏలాంటి నిధులు మంజూరు చేయలేదని అన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి సారించిందని దీనిలో భాగంగా రామగిరి ఖిల్లాను పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దటానికి అదేవిధంగా ఖిల్లాపైన దేవాలయం ఆధునీకరించటానికి ఇతరాత్ర సౌకర్యాల కోసం ప్రభుత్వం రూ. 5కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ పనులు త్వరగా జరిగే విధంగా టూరిజం కమీషనర్ తగు చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. అదేవిధంగా రానున్న గోదావరినది పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మంథని గోదావరినది తీరాన ఆదునాతమైన ఘాట్ల నిర్మాణానికి ఇతర సుందరీకరణ కోసం రూ. 2కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని ఈ పనులు కూడ త్వరితగతిన ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు. మంథని డివిజన్‌లో టూరిజం ద్వార రూ. 7కోట్లతో అభివృద్ధి పనులు జరగటం పట్ల మంథని ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





# ఊరిబయట పెన్షన్ల పంపిణీ

## కిలోమీటర్ వరకు కాలినడకన పెన్షన్‌దారులు

## ఇబ్బంది పడుతున్న వృద్ధులు, వికలాంగులు

## నెట్వర్క్ రావడంలేదని ఊరిబయట పెన్షన్ పంపిణీ పట్టించుకోని అధికారులు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా అందించే పెన్షన్ల డబ్బులకోసం వృద్ధులు, వికలాంగులు ఊర్లోనుండి ఊరిబయటకు సుమారు కిలోమీటరుకు పైగా నడిచి సిగ్నల్ వచ్చే చోటకు వెళ్లి గంటలతరబడి అక్కడే కూర్చొని సిగ్నల్ వస్తే డబ్బులు వచ్చినట్లు, లేదంటే తిరిగి ఇంటికి పోవాల్సిన ఇబ్బందులను పెన్షన్‌దారులు ఎదుర్కొంటున్న సమస్య ఎక్కడో మారుమూల గ్రామంలో కాదంటి కరీంనగర్ జిల్లాకు అతిసమీపంలో మానకొండూర్ మండలం రంగపేట గ్రామంలో చోటుచేసుకుంది. మానకొండూర్ మండల పరిధిలోని రంగపేట గ్రామంలో ఊరుబయట పెన్షన్లను పంపిణీ చేయడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నెట్వర్క్ సిగ్నల్ రావడంలేదని నెపంతో పింఛన్ పంపిణీ చేసేవారు ఊరుబయట సిగ్నల్ ఉన్నచోట పంపిణీ చేస్తుండడంతో వృద్ధులు కిలోమీటర్‌కు పైగా కాలినడకన నడిచి పెన్షన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పింఛన్ దారులు ఆరోపిస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీలో పంపిణీ చేసినప్పుడు వైపై ఉండడంతో ఇలాంటి ఇబ్బంది లేదని పెన్షన్‌దారులు పేర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తె ఎయిర్‌టెల్ నెట్వర్క్ గ్రామంలో రాకపోవడంతో పెన్షన్ దారులు గత నాలుగుమాసాలుగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వృద్ధులు ఆరోపిస్తున్నారు. రంగపేట గ్రామంలో వికలాంగులు, వితంతువులు, వృద్దాప్య పెన్షన్లను ప్రభుత్వం 215మందికి అందజేస్తుంది. గ్రామంలోని పెన్షన్ దారులు గ్రామపంచాయతీ కార్యాలయంలోనే తపాల కార్యాలయం ద్వారా పెన్షన్లను పోస్ట్‌మాన్ అందజేస్తున్నారు. నాలుగుమాసాలుగా ఎయిర్‌టెల్ నెట్వర్క్ వచ్చిన చోట రహదారిపై చెట్లకింద పెన్షన్లను అందించడం జరుగుతుంది. నెట్వర్క్ పోయిందంటే ఆరోజు పెన్షన్లు ఇవ్వడం లేదని వృద్ధులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌ల పాలనలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కేబుల్ ద్వారా వైపై కనెక్షన్ ఇవ్వడంతో పెన్షన్‌దారులకు ఎలాంటి ఇబ్బందిలేదని, ఇప్పుడు ఆకేబుల్ ద్వారా వైపై నెట్వర్క్ లేకపోవడంతో ఎయిర్‌టెల్ నెట్వర్క్ రాక, పెన్షన్‌దారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో నుండి సుమారుగా కిలోమీటర్ పైగా నెట్వర్క్ వచ్చే చోటికి వెళ్లి, గంటల తరబడి కూర్చున్నప్పటికీ నెట్వర్క్ సరిగా రాకపోవడంతో తిరిగి వెనుతిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే డివైస్ మిషన్ ఎయిర్‌టెల్ నెట్వర్క్‌తో టయప్ కావడంతో ఆ నెట్వర్క్ గ్రామంలో రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలోని సమస్యపై తపాలా కార్యాలయం, డిఆర్‌డిఏ, మండల సంబంధిత అధికారులకు సమస్యలపై పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని పలువురు పెన్షన్‌దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంవద్ద పెన్షన్ అందించే విధంగా కృషి చేయాలని గ్రామ పెన్షన్‌దారులు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



# కరీంనగర్ వార్త

## వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### - అధికారులు సమన్వయంతో ఉండాలి

### - మంత్రి శ్రీధర్‌బాబు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని రాష్ట్రఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంథని సింగిల్‌విండో ఆధ్వర్యంలో మంథని ఎఎంసి, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు



కేంద్రాలను మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన సన్న రకాలకు రూ.500 బోనస్ ఇస్తామని రైతులను మిల్లర్లు ధాన్యం కోత విధించి ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. రాష్ట్ర ్ంలో రైతుల రుణమాఫీకి రూ. 18వేల కోట్లను విడుదల చేశామని కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు త్వరలోనే అందిస్తామన్నారు. రైతులు సాంకేతిక పద్దతుల ద్వార పంటలను పండించాలని రైతులకు మేలు చేయటానికి డ్రోన్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజెక్టును మంథని నియోజకవర ్గంలో చేపట్టబోతున్నామని అన్నారు. చిన్న సన్న కారు రైతులకు లాభం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంథని ప్రాంతంలో మరిన్ని గోదాంల ఏర్పాటుకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్‌సప్లై డిఎం శ్రీకాంత్‌రెడ్డి, ఎడిఏ అంజలి, మార్కెట్ సెక్రటరీ సతీష్, కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, నాయకులు శశిభూషణ్‌కాచే,ఆజీంఖాన్, కొండ శంకర్‌తో పాటు సింగిల్‌విండో డైరక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 36ఏళ్ల యోగ జాతీయస్థాయి చరిత్రలో....

### దేవంపల్లి గురుకుల విద్యార్థి దీపక్‌కు బంగారు పథకం

*మానకొండూర్, ప్రభాతవార్త :*

జాతీయస్థాయిలో నిర్వహించిన యోగా పోటీలో 36ఏళ్ల చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి తొలిసారిగా కరీంనగర్ జిల్లా మానకొండూర్(దేవంపల్లి) తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల, కళాశాల విద్యార్థి పి.దీపక్ సబ్ జూనియర్ విభాగంలో బంగారు పథకం సాధించి యోగా చరిత్రలో రికార్డ్ సృషించాడు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఉనాలో ఈనెల 24నుండి 27వరకు నిర్వహించిన జాతీయస్థాయి యోగా పోటీలో కరీంనగర్ జిల్లా, మానకొండూర్(దేవంపల్లి)తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.దీపక్ సబ్ జూనియర్ విభాగం యోగాలో తన ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించాడు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్‌ఠాకూర్ చేతుల మీదుగా విద్యార్థికి బంగారు పథకాన్ని బహుకరించి అభినందించారు. తెలంగాణ యోగా అసోసియేషన్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా దేవంపల్లి గురుకుల విద్యార్థి దీపక్‌ను దేవంపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శివప్రసాద్, శంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.




## నవంబర్ 1వ తేదిన బీసీ కమిషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 1 వ తేదిన కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి కరీంనగర్(కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల) జిల్లా ప్రజలు బిసి కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 1వ తేదిన కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్‌సి/ఎస్‌టి/బిసి/మైనారిటీ/ సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక విశేషణపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బిసి కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్‌ను పూరించి(6)సెట్లను కరీంనగర్ కలెక్టర్‌లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పమేలా ఉప్పతి తెలిపారు.

## పట్టభద్రుల సమస్యలపై పోరాడుతా

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :*

చట్టసభలలో పట్టభద్రుల ప్రాతినిధ్యానికై ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించారు.కానీ ఎమ్మెల్సీగా ఎన్నికైన వారు పట్టభద్రుల సమస్యల సాధనకై పాటుపడుట లేదా పోరాటం చేసుటకు బదులుగా ఎన్నికైన సభ్యులు వారి వారి ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నారు, కానీ పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తున్నారని సోమవారం కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు. తనకు అవకాశం ఇస్తే పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పాటుపడుతానని తెలిపారు. ఈ సమావేశంలో దుర్గం మారుతి, దేవేందర్ రావు, హరికుమార్ గౌడ్, బ్రహ్మం ఆనంద్, కిషోర్, తిరుపతి, జితేందర్, నరహరి, సత్యనారాయణ, పబ్బ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండలపరిధిలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కుక్క రాజయ్య ఇటీవల మృతిచెందాడు.1985-86వ సంవత్సరం 10వ తరగతి మానకొండూర్ ప్రభుత్వ హైస్కూల్‌లో తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు అకాల మరణంతో వారికుటుంబం కష్టాల్లో ఉందని తెలిసి తోటి స్నేహితులు అందరు కలిసి రూ.14600రూపాయలను బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శంకర్, మామిడి మహేందర్, శ్రీధర్, వెంకటస్వామి, మల్లయ్య, చంద్రమౌళి, రాజిరెడ్డి, అంజయ్య, పూసాల వేణు, ఒదయ్య, తిరుపతి పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన పిఎసిఎస్ అధ్యక్షుడు కొండాల్‌రెడ్డి..



*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గత 15రోజులుగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పలు రకాల వరిధాన్యం మార్కెట్‌కు వచ్చినప్పటికి కొనుగోలుదారులు లేకపోవడంతో, రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న తరుణంలో, సోమవారం హుజురాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లి., అధ్యక్షుడు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సన్నరకం, దొడ్డు రకం, ధాన్యాలు మార్కెట్‌కు తీసుకువచ్చేటప్పుడు ఎండలో ఆరబెట్టి, తాలు, చెత్త, మట్టి లేకుండా శుభ్రపర్చి తీసుకువస్తే, గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్‌కు 2320 రూపాయలు, సన్నరకం వరిధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని కొండాల్‌రెడ్డి తెలిపారు. రైతులు గ్రామాలలో కల్లాల వద్ద క్యాన్వాసింగ్ బ్రోకర్లకు, దళారులకు అమ్మి నష్టపోవద్దని, నేరుగా కొనుగోలు కేం ద్రానికి వచ్చి, వరిదాన్యం అమ్ముకుని, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సహాకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎం శంకర్, జి ప్రభాకర్‌రెడ్డి, బి అనసూర్య, సుజాత, జి శ్రీనివాస్, పి ఆంజనేయులు, ఎన్ మధుసూదన్‌రెడ్డి, ఎస్ రవీందర్, ఎస్ లింగారావు, ఎల్ సాయిలు, ఎం లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కర్ణాకర్, బండి రమేష్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## హుజురాబాద్, జమ్మికుంటలలో ఎల్ఐసి ఏజెంట్ల ఆందోళనలు, నిరసనలు..



*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాల వద్ద సోమవారం ఎల్ఐసి ఆల్ ఇండియా లియాఫీ పిలుపుమేరకు, ఎల్ఐసి ఏజెంట్లు వారి చిరకాల అపరిశకృత సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ, లియాఫీ పిలుపు మేరకు హుజురాబాద్, జమ్మికుంట బ్రాంచ్ కార్యాలయాల మందు ఎల్ఐసి ఏజెంట్లు నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జీవిత భీమా సంస్థ అక్టోబర్ నెలలో ఎల్ఐసి పాలసీలలో మార్పులు, చేర్పులు చేసి, పాలసీదారులకు బోనస్, కమీషన్ పెంచడానికి పాలసీపై జిఎస్టిని రద్దు చేయడానికి సమ్మతించాలంటూ సామాన్య ప్రజలు ఎల్ఐసి పాలసీ చేయడానికి ముందుకు రావడం లేదని, లక్ష రూపాయల మొదలుకుని, రెండు లక్షల రూపాయల పాలసీ చేయడానికి పాలసీదారుడు నష్టపోతున్నాడని, 55సంవత్సరాల వయస్సు నుండి 50 వయస్సు తగ్గించడం వల్ల చాలా మంది అర్హత కోల్పోతున్నారని, ఈ మార్పులు, చేర్పులలో భాగంగా ఎల్ఐసి ఏజెంటుకు 1956లో ఎల్ఐసిని జాతీయం చేసినదానికంటే కమీషన్ తగ్గించి, మార్పులు చేసినారని, ఏజెంట్లు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆల్ ఇండియాలో ఏజెంట్ల పరిస్థితి దీనంగా మారిపోయిందని, ఒక ఎల్ఐసి సంస్థలో ఐఆర్‌డిఏ ప్రమేయంతో మార్పులు, చేర్పులు కేంద్ర ప్రభుత్వంతో కుట్రలు పొందుతున్నారన్నారు. ఇప్పటికైన భారత జీవిత సంస్థ ముందుగా పాలసీదారులకు మేలు జరిగే విధంగా, ఆ తదుపరి ఏజెంట్ల జీవనభృతి మెరుగుపరే విధంగా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ లియాఫీ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, కార్యదర్శి చందుపట్ల నర్సింహరెట్టి, కార్యదర్శి బాలసాని రవీందర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు ఈ దేవాల్‌రెడ్డి, ఆర్ సాంబశివరెడ్డి, యం సంపత్‌రావు, ఎస్ సత్తయ్య, ఒగ్గు రమేష్, రాజమల్లు, ఎలగందుల వెంకటేశ్వర్లు, ఒడ్డె రమేష్, సమ్మారావులతో వందలాది మంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - కనీస వేతనం 26,000 ఇవ్వాలి

*- సీపెల్లి రవీందర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు*



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున సిఐటియు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని తదితరుల డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండడి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో పద్మజకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామపంచాతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం గ్రామాల పరిశుభ్రత కొరకు కాలపరిమితి లేకుండా పనిచేస్తున్న కార్మికుల ఇచ్చే 9500 రూపాయలకు మల్టీ పర్పస్ విధానమని పేరు పెట్టి ఒకే కార్మికుడు అన్ని పనులు చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 51 తెచ్చింది.దీని ద్వారా కార్మికుడు ప్రమాద బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కార్మికులకు ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యాలు లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంవత్సరానికి రెండు జతల చెప్పులు,బట్టలు ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఆసంపల్లి బానయ్య,అధ్యక్షులు వైద్య సంపత్ కుమార్,ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల నాగేశ్వర్,ఉపాధ్యాక్షులు ఎండి అప్సర్,సహాయ కార్యదర్శులు వేల్పుల భాస్కర్,బద్రి లక్ష్మణ్,కమిటీ సభ్యులు మల్లారపు రాజయ్య,బండారి రాజయ్య,లచ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### - ఇన్చార్జి ఎంఈవో నరేంద్రచారి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలంటే ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని ఎలిగేడు ఇన్చార్జి ఎంఈవో నరేంద్ర చారి అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ జెడ్‌పి హెచ్ఎస్ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డ్రగ్నిర్మూలన కోఆర్డినేటర్ పిఈటి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినట్లు మీ దృష్టికి వస్తే 1908కు సమాచారం ఇవ్వాలన్నారు. మన వంతు బాధ్యతగా గ్రామాల్లో మత్తుపదార్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రాములు,పద్మ,రమాదేవిలు పాల్గొన్నారు.






## తెల్లబంగారం అమ్మకానికి తెచ్చి.. 5తులాల పచ్చ బంగారం పోగొట్టుకున్న రైతు..

### మెడలో బంగారం ఉంటే.. పెన్షన్ రాదు.. బంగారం తీసి ఫోటో దిగాలంటూ టోకరా..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

శతకోటి ఉపయాలకు.. అనంతకోటి దరిద్రం వెంబడించినట్లు ఆరుగాలం కష్టించి, అంతంత మాత్రంగా పండిన పత్తి (తెల్లబంగారం) అమ్ముకోవడానికి సోమవారం జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌కు ఆ రైతు తమ పత్తి బస్తాలను తెచ్చుకున్నాడు. అక్కడ గ్రేడింగ్‌లో ఆ రైతుకు చెందిన పత్తి బస్తాలు 90 మంది అడ్తిదారుల్లో ఎవరి అడ్తి బస్తాల్లో పడ్డదో తెలియదు. పత్తి ఇంత మొత్తానికి అమ్ముడుపోయిన తర్వాత ఇంటి నుండి ఆ రైతుకు ఫోన్ వచ్చింది.. ఎమయ్యా.. దాచిపెట్టిన బంగారం పత్తి బస్తాల నుండి బయటకు తీసావా..? అని ఆ ఇంటి ఇల్లాలు గుర్తు చేయడంతో ఆ రైతు లబోదిబోమంటూ మధ్యాహ్నం 12గంటల నుండి రాత్రి పొద్దు పోయే దాక గుండెలు బాదుకుంటున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో సోమవారం జరిగింది. కమలాపూర్ మండలం మరిపల్లిగూడెం గ్రామానికి చెందిన రైతు అని తెలియవచ్చింది. ఆ గ్రామంలో ఇటీవల కొద్ది రోజులుగా గ్రామంలో దొంగలు పడుతున్నారని, ఆ ఇంటి ఇల్లాలుకు సంబంధించిన సుమారు 5తులాల బంగారు అభరణాలు చిన్నగా ముటకట్టి పత్తి బస్తాలలో భద్రపర్చారు. కుటుంబ అవసరాల కోసం, పత్తి అమ్ముకుందామంటే.. రోజు రోజుకు పత్తి ధరలు తగ్గిపోతుండడంతో ఇక చేసేది ఏమిలేక, సోమవారం నాడు ఆ రైతు తనకున్న పత్తి బస్తాలను ఆటో ట్రాలీలో వేసుకుని, మార్కెట్‌కు వచ్చాడు. బస్తాలో భద్రపర్చిన బంగారం ఉన్న విషయం మర్చిపోయాడు.. అమ్ముకున్నాక గుర్తుకు వచ్చి.. లబోదిబోమంటున్నాడు. మార్కెట్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోగా, పత్తి బిడ్డింగ్ జరిగిన సమయంలో ఈ రైతుకు చెందిన బస్తాలు ఏ ఆడ్తిదారు ఖాతాలో పడ్డాయో.. మార్కెటింగ్ శాఖ సిబ్బంది పరిశీలన జరుపుతున్నారు. ఇంక బంగారం దొరకలేదు.

## రైతులు పాడి పెంపకంపై దృష్టి సారించాలి

*జూలపల్లి,ప్రభాతవార్త :*

పశువులకు అంటు వ్యాధులు రాకుండా గాలికుంటు వ్యాధి టీకాలు వేసుకోవాలని జూలపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ అజరుద్దీన్,డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి లు అన్నారు.రైతుల వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని డాక్టర్లు సూచించారు. కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో నాగులపల్లిలో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టల నివారణ మందులను,మినరల్ మిక్చర్ పౌడర్‌ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.దీని విలువ 600 రూపాయలు ఉంటుందని ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు 315,గర్భకోశ వ్యాధి చికిత్సలు 38,కృత్రిమ గర్భధారణ 4,దూడల నట్ట నివారణ మందులు 42,తాగించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు యుగంధర్,మంద మల్లేశం,పశుసంవర్ధకశాఖ ఆఫీస్ సిబ్బంది రవి,మల్లేశం,అనిల్,పాడి రైతులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వడ్ల కటింగ్ లేకుండా కొనుగోళ్లు
- రైతులకు మిల్లర్లతో సంబంధం లేదు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతాయని, రైతులతో మిల్లర్లకు ఎలాంటి సంబంధం లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మండలంలోని కాట్నపల్లి, కోమండ్లపల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్ గ్రామాల్లో, పట్టణంలోని శాస్త్రినగర్, పూసాలలో శనివారం ఐకెపి, సింగల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సన్నవడ్లను పండించాలని చెప్పి రైతులకు బోనస్ ఇవ్వడం ఏమో గానీ కనీసం వాటిని కొనుగోలు కూడా చేయలేదని అన్నారు. దీంతో అప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తున్నారని, రైతులకు ఏక కాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రుణ మాఫీ చేయడంతోపాటు రైతులకు పంటల పెట్టుబడి తిరిగి రుణాలు ఇస్తున్నట్లు వివరించారు. సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణ మాఫీ కానీ రైతులకు త్వరలోనే మాఫీ చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యాన్ని రైతులు వెంటనే రశీదులు తీసుకొని ఇళ్లకు వెళ్లొచ్చని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కటింగ్‌ల పేరిట గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు నిలువు దోపిడీ చేశారని, రైతులకు జరిగిన అన్యాయం తనను ఎంతగానో కలిచివేసిందని, రైతులను ఆదుకోవడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగలం అబ్బయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కలేపల్లి జానీ, కల్వల శ్రీనివాస్, ఉస్తెం గణేష్, సతీష్ రావు, సిద్ధ తిరుపతి, కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తదితరులున్నారు.

# రైతులను ఆనందంగా చూడడమే ప్రభుత్వం లక్ష్యం

- గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి
- ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలంలో ఐకెపి పిఎసిఎస్ ద్వారా కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గుండ్లపల్లి పిట్టల ఎల్లయ్యపల్లి, కనగర్తి, మడక శానగొండ, జీలకుంట, భీమరపల్లి గ్రామాలలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ రైతులు వర్షాకాలం పండించిన పంట నాణ్యత మైనది రైస్ మిల్లు వారికి అవుతాను కూడా భాగవస్తది అన్నారు. అదేవిధంగా తాలు తప్ప తరుగున్నం దున 41 కిలో భర్తీ కాంటావేయాలని అన్నారు.

సన్న రకాలకు ఎన్ని క్వింటాళ్లు పండించిన ఒక క్వింటాలకు 500 రూపాయల చొప్పున రైతుకు ఇస్తామన్నారు. మాకు నష్టం జరుగుతుం దని రైస్ మిల్లుల వారు నన్ను సంప్రదిం చగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన రైతులను మోసం చేయవద్దని వారి ముఖంలో ఆనందం చూడడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కానీ నేను ప్రభుత్వంతో మాట్లాడుతానని చెప్పినట్లు వారు తెలిపారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ విషయంలో ఆధార్ కార్డులో రేషన్ కార్డులు పేరు తప్పుబడడం వలన వారికి రుణమాఫీ కాలేదు అవి 4వేల ఖాతాలు ఉన్నాయన్నారు. వారికి రెండు లక్షల లోపు ఉన్నవారికి మాఫీ చేయడం జరుగుతుందని రెండు లక్షల పైన ఉన్న వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ముసఫర్ అలీ ,అధికారి ఏవో భాస్కర్, ఏపిఎం లతా మంగేశ్వరి, సీఓ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండెకి ఐలయ్య, మాజీ వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్, అంబాల కొమురయ్య, నీటి సంఘం మాజీ చైర్మన్ కోట సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీలు చొప్పరి సారమ్మ, రాజయ్య, రాగిడి రవీందర్‌రెడ్డి, నీర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పుప్పాల శంకర్, అంకం రమేష్, పడాల రాజు, సింగిల్ విండో చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్‌గౌడ్, కొట్టే దేవేందర్, కోట విజయ, సంతోష్‌రెడ్డి, కట్కూరి కవిత, సమ్మిరెడ్డి, నాయకులు యాదగిరి సమ్మయ్య, కంకణాల భాస్కర్‌రెడ్డి, గుంటి సదయ్య, కొత్త రెడ్డి మహేందర్‌రెడ్డి, జాగిరి కిషోర్, నోముల సాగర్‌రెడ్డి, గోశిక రాజేశం, రాచర్ల రాకేష్, పలు శాఖల అధికారుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

యుద్ధ ప్రాతిపదికన మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. జిడికె 1వ ఇంక్లయిన్ ఫ్యాన్ హౌస్ వద్ద సిఐటియు కార్మికుల పోరాటంతో సాధించిన మంచినీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులను యూనియన్ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా రామగుండం ప్రాంతంలోని సింగరేణి కార్మికులకు, వారి కుటుంబాలకు శుద్ధమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున పోరాటం చేశామని, ఆ పోరాట ఫలితంగా సింగరేణి యాజమాన్యం 18 కోట్లతో గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులు చేపట్టిందని, ఈ పనులు నత్తనడక సాగుతున్న దృష్ట్యా సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి కార్మికులందరికీ త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి, విజయ్



కుమార్, ఎస్‌కె. గౌస్, దాసరి సురేష్, ఎ. శంకరన్న, వంగల శివరాం రెడ్డి, జలగం సత్యనారాయణ రావు తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# ప్రభుత్వం నుంచి కార్మికులకు వచ్చే లాభాలపై అవగాహన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రభుత్వం నుంచి కార్మికులకు వచ్చే లాభాలపై కార్మికులకు జిల్లా నోడల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఏనుగు మోహన్ రెడ్డి, డికె రావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, లేబర్‌లకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లేబర్‌లకు కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. ప్రతి లేబర్, వర్కర్లకు తమ ఈపిఎఫ్, ఈఎస్ఐ కలిగి ఉండాలని, తద్వారా భవిష్యత్‌లో చేకూరే ప్రయోజనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిధి ఆప్కే నికత్ ద్వారా ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. తిరుపతి రెడ్డి, మిల్లర్లు జైపాల్ రెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, కొమురవెల్లి రాములు, కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల వాసు, రైస్ మిల్లర్లు, లేబర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.




హైదరాబాద్‌లో తెలంగాణ సీనియర్ ఆల్ సీనియర్ సిటిజెన్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ కార్యాలయంలో తెలంగాణణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ సమావేశం యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఘట్ కేసర్ మండల అధ్యక్షులు తోట రంగయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో పలు సమస్యపై చర్చించారు., ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాదవ్, ఉపాధ్యక్షులు టి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కొట్టే మల్లయ్య, ఎస్. లక్ష్మినారాయణ, ఎం. రాజనర్సు, ఎర్ర ప్రభాకర్, ఎన్. ప్రతాప్‌సింగ్, సలహాదారులు చుక్కల నర్సయ్య, ఎం. సత్యనారాయణ, బంగారి మల్లయ్య, వెంకట్ రెడ్డి, సర్జిత్ సింగ్, రఫీక్, దైవధీనం తదితరులున్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం గోదావరిఖని అడ్డగుంటపల్లి, కాకతీయ నగర్, గంగానగర్‌లో బిజెపి నాయకులు సోమవారం నిర్వహించారు. అసెంబ్లీ ప్రవాసి ప్రముఖ్ గొట్టే ముక్కుల సురేష్ రెడ్డి హాజరై సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు జ్ఞాన బిక్ష అందించిన దేశం భారత దేశమని, తిరిగి ఆ దిశగా ప్రయత్నిస్తున్న విశ్వగురువుగా విలసింపజేసేందుకు కృషి చేస్తున్న ధన్యజీవి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. జిల్లా సభ్యత్వ కన్వీనర్ క్యాతం వెంకట రమణ, మహావాది రామన్న, కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్, దండు పవన్, రామగిరి సంతోష్, గడ్డం శ్వేత, చిలుముల స్వరూప, విష్ణు వర్ధన్ రెడ్డి, అభిరామ్, మురళీ తదితరులున్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

## – ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి

**చొప్పదండి ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటి అద్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అయన నివాసం వద్ద పెండింగులో ఉన్న స్కాలర్ షిప్ , ఫీజు రియంబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను స్కాలర్‌షిప్ 6500లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల వారి సర్టిఫికెట్‌కోసం ప్రైవేటు యజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్‌ను తీసుకుని వస్తున్నారని తెలిపారు. పై చదువులకు వెళ్లలేని పరిస్థితి ఉందని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. విద్యార్థులు చదువులకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు విద్యారంగాన్ని పట్టించుకోవాలని జిల్లా వ్యాప్తంగా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకుని వాటిని పరిష్కారం చేసే విధంగా పని చేయాలని కోరారు. రాష్ట్ర



వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఒకరోజు ఫీజు దీక్ష పేరుతో నిరసన కార్యక్రమం ఉంటుందని దానిని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యాక్షులు తిప్పరపు రోహిత్, ఎస్ఎఫ్ఐ నగర అద్యక్షులు ఇషాక్, ఉపాధ్యాక్షులు అకాష్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వం నిరుపేదకు ఇచ్చిన నివేశ స్థలాన్ని.. కబ్జా చేసిన కానిస్టేబుల్..

## ప్రశ్నిస్తే బెదిరిస్తున్నాడు.. పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు ఏ నీడలేని వారికి ప్రభుత్వం అవకాశం ఉన్నకాడా.. నివేశ స్థలాన్ని నిబంధనలకు లోబడి, ఆ పేద కుటుంబానికి ఇచ్చింది. ఆ స్థలంలో ఇళ్లు కట్టుకునే స్థోమత అప్పటికేప్పుడు లేకపోవడంతో ప్రభుత్వ పరంగా మున్సిపల్ అనుమతులు, ఇంటి నెంబర్ తీసుకుని, రేకుల షెడ్ నిర్మించుకుని, బేఫికర్‌గా ఉండిపోయారు. ఖాలీగా ఉన్న ఈ నివేశస్థలంపై ఓ ప్రభుత్వ కానిస్టేబుల్ కన్ను పడింది. ఇక జగమెరిగిన బ్రాహ్మణుడు కావడంతో, అధికార బలాన్ని ఉపయోగించి, తనదైన శైలిలో ఆ భూమిని కబ్జా చేసుకుని, పిల్లర్ రంధ్రాలు చేసి, ఏకంగా ఇళ్లు నిర్మించే పనికి పూనుకోవడంతో లబోదిబోమంటూ ఆ పేద కుటుంబం తమ స్థలం అంటూ కాగితాలు, దస్తావేజులు చూపుతూ లబోదిబోమంటున్నారు. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వాటర్స్ ముందు ఉన్న సర్వే నెంబర్ 467/14లో 1989లో ఆనాటి ప్రభుత్వం నిరుపేదలైన 15మంది లబ్దిదారులకు ఆ ప్రభుత్వ భూమిని కేటాయించి, పట్టా కాగితాలు అందజేసింది. కీర్తి శేషులు రావుల సుశీలకు ప్లాట్ నెంబర్ 15లో 33-40 స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ స్థలంలో 1990 సంవత్సరంలో ఆనాటి కొత్తపల్లి గ్రామపంచాయితీ కార్యలయంలో అధికారికంగా అనుమతి తీసుకుని, 60 రూపాయల చాలానా కట్టి తాత్కలిక ఇంటిని నిర్మించుకున్నారు. ఆ షెడ్‌లో నివాసం ఉంటున్న సుశీల అనారోగ్యానికి గురై తమ ఏకైక కుమారుడు రావుల ఠాకూర్ శ్రీధర్‌సింగ్ తన తల్లి బ్రతికించుకోవడం కోసం లక్ష రూపాయల అప్పు చేసి, ఆసుపత్రికి వెళ్లాడు. ఆ ఇళ్లు నాటి నుండి శిథిలావస్థకు చేరుకోవడంతో, ఎస్సి కులానికి చెందిన గొట్టే హర్షవర్దన్ ఆ స్థలంపై కన్నేసి, కాజేయడానికి ప్రయత్నించాడు. ప్రశ్నించిన పాపానికి కులం పేరుతో దూషించాడని, తమపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. రావుల సుశీల తమ కుమారుడు రావుల ఠాకూర్ శ్రీధర్‌సింగ్, కోడలు కవిత, మనమడు శివలపై జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆనాడు పోలీస్ అధికారులు విచారణ జరిపి, తప్పుడు కేసు బనాయించారని కొట్టివేసారు. ఆనాటి నుండి తమ స్థలాన్ని అక్రమించుకున్న గొట్టే హర్షవర్దన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి





గ్రామ ... కార్యాలయము,
కొత్తపల్లి. మం॥ జమ్మికుంట.

చిల్లర జమలకు ఇచ్చేరశీదు

రశీదు నెం. | తేది 24-2-1990
ఇంటి నెం.
పర్మిషన్ నెం. 88/89
పేరు రావుల సుశీల
ఉద్దేశము
మొత్తం రూపాయలు 60-00
రూపాయలు అక్షరాలలో

మాత్రమే నగదు ముట్టినవి.

తీసుకున్నవారి సంతకం.

పత్రాలు సమర్పించకుండా, సర్వే నెంబర్ వేయకుండా ఇంటి నెంబర్ తీసుకుని, తప్పుడు దస్తావేజుల ఆధారంగా బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి ఎల్లమ్మ పేరిట హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, బాధితులు రావుల ఠాకూర్ శ్రీధర్, కవితలు సోమవారం విలేకరులకు మొరపెట్టుకున్నారు. కొద్ది కాలం తర్వాత రెండోవ కంటికి తెలియకుండా సర్దన ఎల్లమ్మ పేరిట ఉన్న స్థలాన్ని తమ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగి కానిస్టేబుల్ సర్దన రవీందర్ పేరుతో 2020లో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్రేషన్ చేసుకున్నారని, ఆనాటి నుండి జమ్మికుంట పోలీస్ స్టేషన్ మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఎలాంటి న్యాయం జరగడంలేదని, బాధితులు వాపోయారు. సర్దన రవీందర్ పేరున రిజిస్ట్రేషన్ కావడంతో 2024 మార్చి నెలలో పక్కా భవన నిర్మాణాన్ని చేసుకోవడానికి ముగ్గులు పోసి, గుంతలు తీస్తున్నారని, బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన నివేశ స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడానికి కానిస్టేబుల్ రవీందర్‌కు ఏ హక్కులు కల్గిఉనాడో.. ? జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు సమర్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ తమను బెదిరించడంతో 100కు డయల్ చేయగా, జమ్మికుంట పోలీసులు వచ్చి, సమస్య పరిష్కారం అయ్యేవరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని, తాత్కలికంగా నిలిపివేయడం జరిగిందని, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులచే న్యాయ విచారణ జరిపి, చట్టపరంగా ఎవరికి హక్కులు ఉంటే వారు కట్టుకునే విధంగా న్యాయం చేయాలని రావుల ఠాకూర్ శ్రీధర్, కవితలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలి

**మర్రిగూడ,28 అక్టోబర్,ప్రభాతవార్త:** టిపియుఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయులకు పెండింగ్‌లో ఉన్న 4 డిఏలను వెంటనే విడుదల చేయాలని,సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు టిపియుఎస్ మండల శాఖ ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయులకు పెండింగ్‌లో 4 డిఏలను ,పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపి యుఎస్ రాష్ట్ర బాధ్యులు పి.రవీందర్‌రావు,మండల అధ్యక్షులు ఎం.శ్రీ రమణ, ప్రధాన కార్యదర్శి బి,శ్రీశైలం,బి.శంకర్,డి.ప్రవీణ్ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# పేద విద్యార్థినికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

## ...ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఇటిక్యాల మంజులకి ముగ్గురు ఆడపిల్లలు.ఆ ముగ్గురు ఆడపిల్లలకు చదువులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ తల్లి అక్కడ ఇక్కడ పని చేస్తూ చదివించుకుంటుంది.వారిలో రెండవ అమ్మాయి మహితకి ఎంబిబిఎస్‌లో సీటు రావడంతో ఆర్థిక పరిస్థితుల కారణంగా చదించే స్థోమతలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో డాక్టర్ బాల శ్రీనివాస్, సంతోష వారి కుటుంబ సమస్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లడంతోనే ఆ అమ్మాయి చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు తీన్మార్ మల్లన్న.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద బిడ్డ చదువుకోవాలని,అలాంటివారికి ఆర్థికంగాఉన్నవారు సహాయం అందించాలని అన్నారు.ఈడబ్ల్యూఎస్ ద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూఉన్నారని, ఎస్సీ ఎస్టీ, బిసి పిల్లలు ఇబ్బందులతో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మంచి ర్యాంకు వచ్చినా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతన్న పేదింటి బిడ్డలను ఆదుకోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

# నూజివీడు సీడ్స్‌వారి ఆధ్య పత్తిపంటపై క్షేత్ర ప్రదర్శన



**చండూరు రూరల్,28అక్టోబర్,ప్రభాతవార్త:**

చండూరు మండల కేంద్రంలోని దోనిపాముల గ్రామానికి చెందిన నీలకంఠం నరసింహ అనే ఆదర్శ రైతు సాగు చేసిన నూజివీడు సీడ్స్ వారి ఆధ్య(ఎన్‌సిఎస్-1134) అనే పత్తి వంగడం అన్ని రకాల నేలలకు అనుకూలమని, అన్ని రకాల చీడపీడలను తట్టుకునే శక్తి ఉంటుందని టిఎస్ఎల్ సైదులు అన్నారు.సోమవారం పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రకం పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని , గులాబిరంగు పురుగు ఉధృతినుండి తప్పించుకుని మొదటి కోతలోనే 80శాతం పత్తి తీసుకునేందుకు అనుకూలంగా ఉండి అధిక దిగుబడులను ఇస్తుందన్నారు. అదేవిదంగా అధిక మొక్కల సాంద్రతకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. స్థానిక డీలర్స్ మాట్లాడుతూ ఈ పత్తి పంట ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు.వివిద గ్రామాల రైతులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నూజివీడు ప్రతినిధి ఎంఓ సతీష్ కుమార్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

- విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కొనరావుపేట, ప్రభాతవార్త.




దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం కొలనూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి కొలనూర్ ప్రాజెక్ట్ సందర్శించారు. రైతులు ప్రాజెక్ట్‌కు మత్తడి నిర్మాణం లేదని తెలపగా, మత్తడి నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్‌పై తొలి సంతకం చేయడం జరిగిందని అన్నారు. రైతు భరోసా త్వరలోనే ఇస్తామని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణ మాఫీలో భాగంగా సుమారు 18వేల కోట్ల రూపాయలను 22లక్షల మంది ఖాతాల్లోకి జమా చేశామని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమా కాలేదని, అవి జమా చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి 31వేల కోట్ల ద్వారా రుణ మాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో 1కోటి 65లక్షల రూపాయల, కొలనూర్ నుంచి రామన్నపేట గ్రామంలో రోడ్డు, బ్రిడ్జీ నిర్మాణానికి 1కోటి 90లక్షలు, సుద్దాల క్రాస్ రోడ్డు నుంచి మంగళపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణానికి 1కోటి 30లక్షలు, మల్కపేట గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుంచి రామాలయానికి సిసి రోడ్డు నిర్మాణానికి 90లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బ్రిడ్జీల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కొనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శుద్ధ జల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగా దానిని పరిశీలించిన నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి శ్రీనివాస్, ఎపిఓ కస్తూర్బా ప్రిన్సిపల్ ఇందిరా, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, తాళ్ళపల్లి ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ నాయకులు మందాల లింబయ్య, రాస రవీందర్ రెడ్డి, అబ్దుల్ రషీద్, వీరవేణి తిరుపతి యాదవ్, బోయినిదేవరాజు, కాశీరాం, ప్రభాకర్ రెడ్డి, ప్రదీప్, వెంకటేష్, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ప్రమాదకరమైన ట్రాన్స్ ఫార్మర్... భయాందోళనలో విద్యార్థులు అనే శీర్షికన సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైనద వార్త కథనానికి స్పందించిన సెస్ ఎండి శ్రీనివాస్ రెడ్డి వెంటనే మోడల్ పాఠశాలలో ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె బిగిస్తామని, విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూస్తామని, పాఠశాల యాజమాన్యం ట్రాన్స్ ఫార్మర్‌కు వేరే స్థలం చూపిస్తే అక్కడకు మారుస్తామని, అప్పటి వరకు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. కొన్నేళ్లుగా ట్రాన్స్ ఫార్మర్ మార్చమని అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని, వార్త పత్రికలో కథనానికి స్పందించిన అధికారులు వార్త పత్రికకు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## టెండర్లు పిలిచి పనులు చేపట్టండి

- అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన 4.90 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి సత్వరమే పనులు పూర్తి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్.యం.డీ.కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఆ శాఖకు సంబందించిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరి గోడలు, టాయిలేట్లు, వంట గదుల నిర్మాణ పనులకు 4.90 కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఆయా పనులు చేపట్టేందుకు వీలుగా వెంటనే టెండర్లు ఆహ్వానించాలన్నారు. అర్హులైన టెండరుదారులకు పుల కంట్రాక్ట్ అప్పగిస్తూ వెంటనే పనులు ప్రారంబించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పటికి అప్పుడుపనులను పర్యవేక్షించాలన్నారు. అలాగే నియోజకవర్గంలో చేపట్టిన పంచాయతీరాజ్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలన్నారు. ఈసమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీర్లు చంద్రశేకర్, కరీంనగర్, భూమేశ్వర్ సిరిసిల్లా, డీ.ఈలు మంజుభార్గవి, రవి ప్రసాద్‌తో పాటుగా ఏఈలు, ఇతర అభివృద్ధి అదికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను చెల్లించాలి

కేసముద్రం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హోమ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దారుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఉపాధ్యాయుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

- పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ
- గాయత్రి విద్యార్థినీలను అభినందించిన ఎసిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. గాయత్రి పాఠశాలకు చెందిన విద్యార్థులు రాజ్య పురస్కార్‌కు అర్హత సాధించిన సందర్భంగా ఎసిపి కృష్ణ, ప్రిన్సిపల్ అల్లంకి శ్రీనివాస్ వారిని అభినందించి, ఎసిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు. ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, తెలంగాణ స్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గోదావరిఖనిలో వారం రోజుల పాటు నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్‌లో గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన గైడ్స్ వెన్నెల, సాత్విక, శ్రీజ, శ్రీహర్ష, అదీబాలు పాల్గొని తమ ప్రతిభను చూపి రాజ్య పురస్కార్‌కు అర్హత సాధించడం పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే పిల్లల్లో సమాజ సేవ చేయాలనే ఒక గొప్ప ఆలోచనను కలిగిస్తూ, తమ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థులలో సేవా భావాన్ని పెంపొందిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని ఎసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజని శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

## ప్రజా వాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ 8, ఇతర సమస్యలపై 8మొత్తం 16 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికా రులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## సారథి కళాకారుల అవగాహన ప్రదర్శన

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గ రాజేశ్వర తండా గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందంచే అవగాహన కళ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు రుణ మాఫీ, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శ రాములు, వంతడుపుల గణేష్ తదితరులున్నారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.



కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల కళాకారుల సంఘం నాయకులు దొంగరి లక్ష్మీరాజం, షిర్డీ మల్లేశంలు అన్నారు. సోమవారం చందుర్తిలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కళాకారులు ఎంత గానో పాటు పడ్డారని అన్నారు. వారిని ఏ ప్రభుత్వాలు ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కళాకారులను గుర్తించి వారికి పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని అన్నారు. కళాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని అన్నారు. అంతరించిపోతున్న, కనుమరగవుతున్న కళలకు, కళాకారులు జీవం పోస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నిరుపేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.

# ముత్తారం కస్తూర్భాలో 53 మంది విద్యార్థినీలకు అస్వస్థత

- పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స
- పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- విద్యార్థినీలకు మెరుగైన వైద్యం: మంత్రి
- మిగతా విద్యార్థినీలకు వైద్య పరీక్షలు


ముత్తారం, ప్రభాతవార్త.





ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం రాత్రి 53 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారు. ఒకేసారి అందరికీ విపరీతమైన దగ్గు వచ్చి అస్వస్థతకు గురి కావడంతో వారిని హుటాహుటిన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను పరామ ర్శించారు. జరిగిన ఈ సంఘటన విద్యారి ్థనీలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధ ర్‌బాబు మాట్లాడుతూ కెజిబివిలో 53 బాలికలు అస్వస్థతకు గురయ్యారని వార్డెన్ సమాచారంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి వారిని తరలించి, 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులతో మెరుగైన చికిత్స అందించామని తెలిపారు. విద్యార్థినీలు ప్రస్తుతం క్షేమంగా ఉన్నారని, బాలికలు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించి, బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని తెలిపారు. బాలికలు ఒకేసారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్‌ను తరలించాలని అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థినీలు పూర్తి స్థాయిలో కొలుకునే వరకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ బి.గంగయ్య,





జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు తదితరులున్నారు.

### పాఠశాలలోని మిగతా విద్యార్థినీలకు వైద్య పరీక్షలు...

53 మంది కస్తూర్బా విద్యార్థినీలు అస్వస్థతకు గురి కాగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ అన్నప్రసన్న, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాఠశాలలోని విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినీలకు అనారోగ్య లక్షణాలు లేవని, ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి,ప్రభాతవార్త :



ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం రోజున ఎండపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించి ధాన్యం తూకంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎండపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నియమ నిబంధనలకు అనుగుణంగా వరిధాన్యం కొనుగోలు చేపట్టాలని అదే సమయంలో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని,రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ గూడ రాంరెడ్డి, డైరెక్టర్లు,వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేంధర్‌రెడ్డి,ఎఈవో అలేఖ్య, మద్దుల గోపాల రెడ్డి, రామ్మోహన్‌రావు, మొహమ్మద్ అభి,పుదారి రమేష్,గాజుల విజయ్ గౌడ్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జిఎం కమిటీ మెంబర్ గా సాయిక్రిష్ణ ఎంపిక

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్జీ-3 ఏరియాలో ఐఎన్‌టీయూసి యూని యన్ గెలుపొందడం జరిగింది.దీనిలో భాగంగా ఏఎల్పి లో ఓవర్‌మెన్ గా పనిచేస్తున్న కిలిశెట్టి సాయిక్రిష్ణ యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గెలుపులో కీలక పాత్ర పోషించారు.ఆర్జీ-3 అండ్ ఏపిఏ బ్రాంచ్ సెక్రెటరి గా మరియు ఏపిఏ ఇంచార్జ్ గా కూడా సాయిక్రిష్ణ పనిచేశారు,ఇటీవలే యూనియన్ సెక్రెటరి జనరల్ జనక్ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ కోట రవిందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు నియమించిన జీఎం నూతన కమిటీలో జీఎం కమిటి మెంబర్ గా సాయిక్రిష్ణ ను నియమించారు.వీరితో పాటు మిగతా సభ్యులను ఆర్జీ-3,ఏపిఏ జీఎంలు సుధాకర్ రావు,వెంకటేశ్వర్ రావు ఇతర అధికారులతో పరిచయం చేశారు.ఈ సందర్భంగా సాయిక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు ఆశిస్సులు,సహకారంతో సింగరేణి అభివృద్దికి,కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని,కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి కార్మికుల కోసం పనిచేస్తామని తెలియజేశారు.తన నియామకానికి సహకరించిన కనీస వేతనాల కమిటి చైర్మన్ జనక్ ప్రసాద్,కోట రవిందర్ రెడ్డికి,వివిధ కమిటి సభ్యులకు, ఐఎన్‌టీయూసి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని వార్త



# గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంథని - ప్రభాతవార్త



గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం ఎంపిడివో కార్యాయలం ఎదుట వారు సమస్యల సాధన కోసం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి రెండవ పిఆర్‌సీని వర్తింప చేసి వేతనాలు పెంచాలని అదేవిదంగా మల్టిపర ్పస్ విధానాన్ని రద్దుచేసి బకాయిల వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదిమాసాలు గడిచిన ఒక్క సమస్యకు కూడ పరిష్కారం చూపలేదని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వారు డిమాండ్ చేస్తూ ఎంపిడివోకు వినతి పత్రం అందించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్, కార్మికులు కాసిపేట ఆశోక్, గుజ్జుల వెంకటేశ్, మిట్ట శ్రీనివాస్, పసుల సంతోష్, గడ్డం నవీన్, వేలు ్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు కోతుల బెడద నివారణకు చర్యలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు కోతుల బెడదతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజల విజ్ఞప్తి మేరకు కోతులను పట్టేవారిని పిలిపించి కోతులను పట్టించి వాటిని సురక్షిత ప్రాంతాల్లో వదిలేయటం జరుగుతుందని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మంథని పట్టణంలో కోతులను పట్టి బుట్టలో వేయగా వాటికి చైర్‌పర్సన్ ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోతులను ప్రత్యేక బృందాల ద్వార పట్టించి వాటిని అడవుల్లో వదిలేయటం జరుగుతుందని పట్టుకున్న కోతులను ఆహారంగా పట్టణ ప్రజలు, వ్యాపారస్థులు ఆహారాన్ని అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, చొప్పకట్ల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా చిల్లా నిరంజన్

దంతాలపల్లి,అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల జర్నలిస్టుల కమిటీ అధ్యక్షునిగా చిల్లా నిరంజన్ 2వ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు,ఎంపిక కార్యక్రమానికి మండలంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరుకాగ ముఖ్య అతిధిగా టిజేపే జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వరంలో సమావేశం నిర్వహించారు.

# కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..

### -ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి-ప్రభాతవార్త





సింగరేణి సంస్థ,రామగుండం-3 ఏరియా ఆద్వర్యంలో జీఎం కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 3 కోట్ల 56 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి సోమవారం నాడు రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పరిశ్రమలు,వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు,ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామని,గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని,ముమ్ముందు సింగరేణిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఉద్యోగులందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఎకో పార్కు నందు సుందరీకరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్‌ఫ్లై గార్డెన్,లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు,పక్షుల సందర్శన కేంద్రం మొదలగు వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ ఎకో పార్కు పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు.

### శిశు సంరక్షణ కేంద్రం భవనాన్ని ప్రాంభించిన మంత్రి

ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో పనిచేసే



టువంటి మహిళా ఉద్యోగుల సౌకర్యాలకోసం నూతనంగా ఏర్పాటు చేసినటువంటి క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం)భవనాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం ప్రారంభించారు.మహిళా ఉద్యోగులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కే.వెంకటేశ్వర్లు,గుర్తింపు సంఘం డిప్యూటి జనరల్ సెక్రెటరి వైవి రావు,తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్,అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ,రామచంద్రా రెడ్డి,కోట రవిందర్ రెడ్డి,ఎస్వోటు జీఎంలుజి.రఘుపతి, బి.సత్య నారాయణ,ఏరియా ఇంజనీర్ వై.విజయశేఖర్ బాబు,ఫైనాన్స్ విభాగాధిపతి శ్రీనివాసులు,సివిల్ విభాగాధిపతి రాజేంద్ర కుమార్,పర్యావరణ అధికారి పి.రాజిరెడ్డి,ఫారెస్ట్రీ అధికారి కళ్యాణ్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జిఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలకు అంతర్గాం పాఠశాల విద్యార్థులు ఎంపిక

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



ఈనెల 29న జరిగే ఎస్‌జిఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలకు అంతర్గామ పాఠశాలకు చెందిన 6గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు సింగు సత్తయ్య తెలిపారు.పాఠశాలకు చెందిన తునికి హర్షవర్ధన్,అల్లెపు పూజ,తునికి కీర్తన,శివరాత్రి శరణ్య,అల్లెపు శృతి,కుంచెపు వైశాలి ఎంపిక అయినట్లు ప్రధానోపాద్యాయులు సత్తయ్య తెలిపారు.ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికై పాఠశాలకు మంచి పేరు,గుర్తింపు తీసుకురావాలని అభినందిస్తూ కోరారు.విద్యార్థులను,వ్యాయామ దర్శకుడు కొండపలుకుల కోటేశ్వర్‌రావును పాఠశాల సీనియర్ ఉపాద్యాయుడు చీటి భూపతిరావు,ఉపాద్యాయులు బాలే సరోజ,ఎర్రోజు అనిత,మాడ రజనీకర్‌రెడ్డి,భోగ రాజేంధర్,ఎండి ఫక్రుద్దీన్,శీలం శరత్ అభినందించారు.

## రామగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి

### - రామగుండం డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంగా రామగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని, రామగుండం పేరుతో వచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కౌన్సెలర్లు మల్లయ్య, బూతగడ్డ సంపత్, తాడూరి పుష్పకళ శ్రీమాన్ కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రామగుండం పేరుతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చిందని మంత్రి దృష్టికి వారు తీసుకు వెళ్లగా, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు మార్పు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. రామగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, వెంటనే ఉన్న కలెక్టర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే రామగుండంతోపాటు మంథని, సుల్తానాబాద్ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కాంగ్రెస్ కౌన్సెలర్లు మంత్రికి విన్నవించారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విషయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు సైతం తన దృష్టికి తీసుకు వచ్చారని, మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ కౌన్సెలర్లకు మంత్రి తెలిపారు. మంత్రి హామీ ఇవ్వడంతో కౌన్సెలర్లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### - రిమాండ్‌కు తరలింపు

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిరిసిల్ల అశోక్‌కు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులు వేములవాడ మండలం నాంపల్లికి చెందిన జడల నాగరాజు, వేములవాడ టౌన్‌కు చెందిన తోట జగన్ 120 గ్రాముల గంజాయి తరలిస్తుండగా సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. తర్వాత విచారణ ప్రారంభించి నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. గంజాయిని ఎవరైనా కలిగి ఉన్న, సరఫరా చేసి, అమ్మిన, సేవించిన వారిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన ఏమైనా సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని సిఐ కోరారు.

## గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటాం

### -హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం

### - రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




కాంగ్రెస్ పార్టీ పక్షాన గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హత్య చేసిన నిందితులను చట్టపరంగా శిక్షిస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రూరల్ మండలం జాబితాపూర్ మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంగారెడ్డిని హత్య చేయడం చాలా బాధకరమని కాంగ్రెస్‌పార్టీలో మంచి నాయకుడిగా గంగారెడ్డి పేరు తెచ్చుకున్నాడని గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేయడంతో పాటు పాఠశాలలో నిర్మిస్తున్న బాత్రూంలకు నీరు పట్టడానికి వెళుతున్న సమయంలో హత్య చేయడం చాలా దురదృష్టకరమన్నారు.హత్య చేసిన దుండుగులను చట్టపరంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి ఇలాంటి నాయకుడు పక్కన ఉండే కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరమని ఆయన కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని పేర్కొన్నారు.ఆయన వెంట ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మఖ్ఖాన్ సింగ్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

ఐనవోలు,అక్టోబర్28,ప్రభాతవార్త

ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.రాష్ట్ర కార్యదర్శిగా వంగేటి అశోక్‌కుమార్,హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా సురేష్‌కుమార్,వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుబ్బా శ్రీనివాస్, కార్యదర్శిలు దొడ్డి మోహన్‌రావు,శ్రీరాం రవీందర్,గందె శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను, కమిషన్ సభ్యులను సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేసన్ అధ్యక్షులు యాట ఓదెలు, ప్రధాన కార్యదర్శి గంగారాం లింగమూర్తి, కేంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆరెపల్లి రాంచందర్, కేంద్ర ఉపాధ్యక్షులు బడికెల కృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ దామెర ప్రవీణ్ కుమార్, దాట్ల ఉపేందర్ తదితరలు కోరారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జరుగుతున్న పదోన్నతుల జాప్యంపై కమిటీకి వివరించారు.

## సుల్తానాబాద్‌లో కార్తీక నగర సంకీర్తన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కార్తీక పౌర్ణమికి ముందు నుంచే ఆశ్వీజ పౌర్ణమి నుంచి కార్తీక పౌర్ణమి వరకు నగర సంకీర్తన సాంబశివ దేవాలయం పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. పూజారి రమేష్ శర్మ కార్తీక దీపం జ్యోతిని పట్టుకొని రాగా, పలువురు దంపతులు ఆ జ్యోతిలో వత్తులు వేసుకొని మొక్కు కోవడం ఆనవాయితీగా వస్తుంది. కాగా సోమవారం రామ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి రమేష్ శర్మ కుమారుడు సాయి ప్రణయ్ శర్మ దీపం జ్యోతిని తీసుకొని రాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగర సంకీర్తన అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన పురాణం, శ్రావణం చెప్పారు. పూజారికి భక్తులు, దంపతులు, దీప దానం చేసి ఆశీర్వచనం పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారి వల్లకొండ మహేష్ వర్మ, భక్తులు బండి రామోహన్, కొమురవెల్లి భాస్కర్, అంజయ్య, సత్యం, శ్రీనివాస్, పైడ ఆంజనేయులు, మహిళలు పారువెల్ల కల్యాణి, వైష్ణవి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనరేట్‌లో ఓపెన్ హౌస్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి...





ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. గోదావరిఖనిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 1000 మంది ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురిచి, బిడి టీమ్ ఎక్విప్మెంట్, పోలీసు చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ఫింగ్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఎకె 47, ఎస్ఎల్ఎల్, కార్బన్, 9ఎంఎం, బిడి టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, రోడ్డు ప్రమాదాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపిమాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐ దామోదర్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఆరోగ్యవంతమైన మంథని గా తీర్చిదిద్దుతా

**- భావితరాల విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలి**

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

రాబోయే తరాలకు ఉన్నత సేవలు అందించే భావి భారత పౌరులైన విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నపుడే అన్ని రంగాలు బాగుంటాయని అందులో భాగంగానే ఆరోగ్య వంతమైన మంథని తయారు చేయటానికి తాను నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రోషిణి పౌండేషన్ ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు డెంటల్ మెడికల్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండే విధంగా చూసుకోవలసిన భాధ్యత మనపైన ఉంది. విద్యార్థుల తల్లి దండ్రులు ఆర్థికంగా బలంగా లేకపోయినను వారు వారి పనుల్లో బిజీ ఉండి పట్టించుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఆరోగ్యం విషయంలో అవగాహన కల్పించి వారికి ముఖ్యంగా డెంటల్ విషయంలో స్రీనింగ్ నిర్వహించటంతో పాటు వారికి అవసరమైన చికిత్స అందించటం జరుతుందన్నారు. పండ్ల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని దంతాల విషయంలో పరిశుభ్రత లేని పక్షంటో ఓరల్ క్యాన్సర్‌వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. అందుచేత చిన్న వయసులోనే పండ్లను జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. చదువుకున్న వారికి జ్ఞానం ఉంటుందని చదువుకోని వారితో అరాచకం సృష్టించే అవకాశం ఉంటుంది ప్రజలకు శాంతి లేకుండా కొంతమంది చేస్తారని అన్నారు. ఉన్నత చదువులు చుదుకుని ముందుకు వెళ్లాలని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. మంథని ప్రాంతం సరస్వతీ కేంద్రంగా నిలుపాలని ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల, ఐఐటి, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంథని ప్రాంతం అభివృద్ధికోసం నిరంతరం కృషిచేస్తామన్నారు. మంథని ప్రాంతంలో కొంతమంది మూర్ఖులు అబివృద్ధిని ఆపే ప్రయత్నం చేసే వారు ఉన్నారని అందుచేత నిదులు మంజూరు అయ్యేంత వరకు చెప్పనని ఆయన అన్నారు. నియోజకవర్గంలో తప్పకుండా మార్పు చూపెడుతానని చెప్పిన ఇప్పుడు చేసి చూపిస్తానని అన్నారు. ఆరోగ్య కరమైన తెలంగాణ కోసం ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందన్నారు. మంథని ప్రాంతానికి చెందిన వారు ఎన్టీపీసీ అభివృద్ధికి భూములు ఇవ్వటం జరిగిందని ఇక్కడి నిరుద్యోగులు అర్హ్వతను బట్టి వారికి ఉద్యోగాలు కల్పించాలని అదేవిధంగా రామగిరి ఖిల్లా అభివృద్ధిలో ఎన్టీపీసీ ద్వార సహాకారం అందించాలన్నారు. మంథని ప్రాంతంలోని ఎల్ మడుగు నుండి ఖానాపూర్ వరకు రూ.7కోట్లతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగగిందని ఏకో టూరిజం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎన్టీపీసీ ఈడి కేదార్ రంజన్ పాండు, టూరిజం రాష్ట్రకమీషనర్ ప్రకాశ్‌రెడ్డి, రోహిణి ఫౌండేషన్ నిర్వాహకులు సంపత్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్యతో పాటు అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# రహదారుల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు మంజూరు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

*పెగడపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త :*

మండలంలోని రహదారుల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. కీచులాటపల్లి నుండి మల్లాపూర్ రాజీవ్ రహదారి వరకు రోడ్డు నిర్మాణ పనులకు రూ.8.20 కోట్లు, ఏడూమోటపల్లి తండ నుండి పెగడపల్లి వరకు రహదారికై రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయని రోడ్డు నిర్మాణానికి కావలసిన టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను అదేశించారు. మంగళవారం కీచులాటపల్లి గ్రామంలో రోడ్డుకు కావాలసిన స్థలాన్ని పరిశీలించారు ఎన్నో ఎండ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారులను నిర్మాణానికి సీఆర్ఆర్ నిధులు కేటాంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు కడారి తిరుపతి, ఆకుల విష్ణు, తడగొండ రాజు, ఇస్లావత్ రవినాయక్, చెట్ల కిషన్, పురుషోత్తం అనీల్ గౌడ్, తోట మల్లేశం, పురుషోత్తం అనీల్ గౌడ్, చాట్లా విజయ భాస్కర్, కుంచె రాజేంధర్, తిరుపతి రెడ్డి, ప్రశాంత్, బండారి శ్రీనివాస్, వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యమే, పల్లెల్లో అస్తవ్యస్తం

**నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు**

**ఊటూర్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధికి నోచుకోలేదని పల్లెలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలో తెల్లవారుజామునే మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి గ్రామంలో పలువీధులగుండా, దళిత వాడల్లోని రోడ్లు, డ్రైనేజీలను పరిశీలస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఊటూరు గ్రామంలోని దళిత వాడల్లో రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గతపాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు ఇండ్లు లేక ప్లాస్టిక్



కవర్లతో(టార్పిన్)కప్పుకొని జీవిస్తున్నారని, అలాగే ఉమ్మడి కుటుంబంలో ఇరుకైన గదుల్లో ఉండే వారికి ప్రాధాన్యత ఇస్తూ, నిజమైన నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరుకు కృషిచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో వివిధ కులసంఘాల భవనాలను మంజూరు చేసి, నిర్మాణం మధ్యలోనే నిలిపివేసిన అన్ని కులసంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఇంద్రమ్మ పథకం ద్వారా 3500ఇండ్లు మంజూరు కానున్నాయని, ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నప్పటికీ తమదృష్టికి ఎందుకు తీసుకురాలేదని గ్రామపెద్దలను ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులను సమకూర్చడం, భవిష్యత్తు తరాలకోసం పాఠశాలను అభివృద్ధి పరచడమే కాకుండా అద్భుతంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమదృష్షికి తీసుకురవాలని, సమస్య పరిష్కారం కోసం తమవంతు కృషిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి, మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్. ఏఎంసీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రామడి తిరుపతి, గసిగంటి సంపత్, వెలిశెట్టి కిషోర్, కోండ్ర సురేష్, ముదిగంటి తిరుపతిరెడ్డి, అంతడుపుల శంకర్, జంగ శ్రీధర్‌రెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, దొమ్మాటి మల్లేష్‌గౌడ్, పూరెల్ల చంద్రమౌళిగౌడ్, పోచంపల్లి కుమార్, ఆరెపల్లి దేవయ్య, రాపాక సుభాష్, పడాల చక్రవర్తిగౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రీధర్, భూంరెడ్డి, గణపతి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.